

హైదరాబాద్ వార్త

# సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన శ్రీగణేశ్

**హైదరాబాద్, జూన్ 04, ప్రభాతవార్త:** ఉపఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేశ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం కలిశారు. కంటోన్‌మెంట్ నుంచి ఆయన పోటీ చేసి 9,725 ఓట్ల మెజారిటీతో గెలిచిన విషయం తెలిసిందే, ఈ నేపథ్యంలో సిఎం నివాసానికి వెళ్ళి మర్యాదపూర్వకంగా ఆయనను కలవగా, ముఖ్యమంత్రి ఆయనకు శాలువా వేసి సన్మానించి అభినందనలు తెలిపారు. అంతకు ముందే కంటోన్‌మెంట్ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధుకర్ నాయక్ నుంచి ఎమ్మెల్యేగా నియామక పత్రాన్ని స్వీకరించారు.



కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన శ్రీగణేశ్‌ను అభినందిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

## బిజెపి సంబురాలు



సికింద్రాబాద్ బిజెపి అభ్యర్థిగా గెలుపొందిన కిషన్ రెడ్డి విజయోత్సవ వేడుకల్లో పాల్గొని కమలం పువ్వును చూపిస్తున్న దృశ్యం



మల్కాజ్‌గిరి ఎంపీగా ఈటల రాజేందర్ విజయం సాధించటంతో కౌంటింగ్ కేంద్రం వద్ద బిజెపి శ్రేణుల సంబరాల దృశ్యం

# గ్రేటర్‌లో వికసించిన 'కమలం'



సికింద్రాబాద్
విజేత: జి.కిషన్‌రెడ్డి
సమీప ప్రత్యర్థి: దానం నాగేందర్
మెజారిటీ: 48,944



మల్కాజ్‌గిరి
విజేత : ఈటల రాజేందర్
సమీప ప్రత్యర్థి : సునిత మహేందర్‌రెడ్డి
మెజారిటీ : 3,91,475



చేవెళ్ల
విజేత: కొండ విశ్వేశ్వర్‌రెడ్డి
సమీప ప్రత్యర్థి: రంజిత్‌రెడ్డి
మెజార్టీ: 1,79,021



హైదరాబాద్
విజేత: అసదుద్దీన్ ఒవైసీ
సమీప ప్రత్యర్థి: మాదవీలత
మెజార్టీ: 3,38,087

**-సికింద్రాబాద్ నుండి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**
**-మల్కాజ్‌గిరి నుండి ఈటల, చేవెళ్లలో విశ్వేశ్వర్‌రెడ్డి**
**-పాతనగరం మజ్లిస్‌కే పట్టం**
**-హైదరాబాద్ నుండి ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ**
**-ఖాతా తెరవని బిఆర్ఎస్**

**హైదరాబాద్, జూన్ 4 ప్రభాతవార్త**

గ్రేటర్ పరిధిలోని లోక్‌సభ స్థానాల్లో కమలం వికసించింది. పాత నగరం మజ్లిస్‌కే పట్టం దక్కింది. సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల స్థానాల్లో బిజెపి అభ్యర్థులు విజయదుందుంభి మోగించింది. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుండి మరోసారి ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌పై 52,802 ఓట్ల మెజార్టీతో కిషన్‌రెడ్డి విజయం సాధించారు. మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానం నుంచి సీనియర్ నేత ఈటల రాజేందర్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి సునితా మహేందర్‌రెడ్డిపై 3.91లక్షలు మెజార్టీతో గెలిపొందారు. చేవెళ్ల నుండి విశ్వేశ్వర్‌రెడ్డి విజయం సాధించారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిపై 1.లక్ష79 వేల మెజార్టీతో గెలుపొందారు. ఇక హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి ఐదవ సారి ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఆయన బిజెపి అభ్యర్థి మాధవీలతపై 3.38 లక్షల మెజార్టీతో ఘనవిజయం సాధించారు.

### తృతీయ స్థానంలో బిఆర్ఎస్..

డిసెంబరులో జరిగిన శాసనసభ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలోని 24 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 16 అసెంబ్లీ నియోజకవర్గాలు బీఆర్ఎస్ గెలిచినప్పటికీ లోక్‌సభ స్థానాల్లో గెలవకపోవడం ఆపార్టీని మరోసారి అంతర్మథనంలోనికి నెట్టింది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత అపజయాన్ని సమీక్షించుకున్న బిఆర్ఎస్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన కొద్దిరోజుల ముందు నుంచి మాత్రమే ప్రజల్లోకి వెళ్లడం ప్రారంభించింది. ఎన్నికల్లో తమ లోపాలను సమీక్షించుకోవడం కంటే అధికార పార్టీని దుమ్మెత్తిపోసుకోవడమే లక్ష్యంగా పెట్టుకోవడంతో ఆ ప్రభావం ఎన్నికల్లో కనిపించింది. పోటీ చేసిన ప్రతిచోటా కూడా బిఆర్ఎస్ కనీస స్థాయిలోకూడా నిలవలేకపోయింది.గ్రేటర్ పరిధిలోని సికింద్రాబాద్,, చేవెళ్ల, మల్కాజ్‌గిరి స్థానాల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించగా తమ సమీప ప్రత్యర్థిగా కాంగ్రెస్ అభ్యర్థులు నిలవగా, బీఆర్ఎస్ అభ్యర్థులు తృతీయ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. సికింద్రాబాద్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ విజయం సాధిస్తారని మొదటి నుంచి ఆపార్టీ గట్టి నమ్మకంతో ఉండగా..ఇక్కడ కూడా బిజెపికి కనీస స్థాయిలో కూడా పోటీ ఇవ్వలేకపోవడం ఆపార్టీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. కనీసం అధిక్యం దరిదాపుల్లోకి కూడా బిఆర్ఎస్‌కు చెందిన నేతలు రాకపోవడం గమనార్హం. ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్-బిజెపి మధ్య పోటీ నెలకొంది.కాగా,కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పటినుంచే కాకుండా ఎన్నికలకు ముందు నుంచే బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి క్యూకట్టారు. ఈ వలసలను అరికట్టడంలో నాయకత్వం విఫలం అయిందనే చెప్పాలి. ఎన్నికల సమయంలో అయినా కొంతమేర పార్టీని పటిష్టం చేసుకుని ప్రజల్లోకి వెళ్లాలని భావించినా ఆప్రభావం ఎక్కడా పోలింగ్‌లో కనిపించలేదు. దీనికితోడు ఎన్నికల మేనేజ్‌మెంట్‌లో పూర్తిగా విఫలం అయింది. గత ఎన్నికల సమయంలో అభ్యర్థులు విశృంఖలంగా వ్యయం చేసారు. ఆపరిస్థితి ఇపుడు బిఆర్ఎస్‌లో కనిపించలేదు. పార్లమెంటు ఎన్నికలే కదా అన్నట్లుగా మౌనంగా ఉండిపోయారు. దీనికితోడు పోటీచేసిన అభ్యర్థులు కూడా అధినేత మాటను కాదనలేక పోటీలో నిలుచున్నట్లుగానే కనిపించింది. ఇదిలా ఉంటే ఇపుడు గ్రేటర్‌పరిధిలో భారతీయ జనతాపార్టీ మెరుగుపడుతోంది.

### జంప్‌చేసిన నేతలకు కాంగ్రెస్ టికెట్లు..

బిఆర్ఎస్‌లో ఓ వెలుగు వెలిగి తీరా లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి ఎన్నికల బరిలోకి దిగిన నేతలకు ఓటర్లు బ్రేకులు వేశారు. సికింద్రాబాద్ నుంచి దానం నాగేందర్, మల్కాజ్‌గిరి నుంచి సునితా మహేందర్‌రెడ్డి, చేవెళ్ల నుంచి రంజిత్‌రెడ్డిలు కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీ చేసి ఓటమి చెందారు. వీరంతా బిఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిననేతలు కావడం గమనార్హం. కాగా,ఖైరతాబాద్ అసెంబ్లీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన దానం నాగేందర్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని, సికింద్రాబాద్ లోక్‌సభ టికెట్ ఇచ్చి ఎన్నికల్లో నిలబెట్టినా ఆశించిన ఫలితాలు సాధించలేకపోయారు.అయితే ఈ స్థానంలో పాటు మల్కాజ్‌గిరి, చేవెళ్ల పరిస్థితి కూడా ఆదే విధంగా ఉంది. బిఆర్ఎస్ నుంచి దిగుమతి తీసుకొని పార్టీ టికెట్ ఇచ్చి ఎన్నికల్లో నిలబెట్టి గెలుపుకోసం కాంగ్రెస్ పార్టీ విశ్వప్రయత్నాలు చేసినా అంతర్గత కుమ్ములాటలే అభ్యర్థి విజయానికి బ్రేకులు వేసినట్లుగా తెలుస్తోంది. మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానంలో ఏకంగా రెండులక్షల పైచిలుకు మెజార్టీతో బిజెపి అభ్యర్థి గెలిచారంటే కాంగ్రెస్ పార్టీకేడర్ అభ్యర్థిపట్ల విముఖంగా ఉన్నారనే తెలుస్తోంది. వీటికితోడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ప్రధానమైన సామాజిక భద్రతా పింఛన్లు అమలు కాకపోవడం, 200 యూనిట్ల ఉచిత కరెంటు మెజార్టీ భాగం ఇప్పటికీ అమలుకాకపోవడం కూడా కొన్ని ప్రాంతాల ఓటర్లలో బలంగా నాటుకుపోయింది. ఈ ప్రభావం ఎన్నికల్లో చూపించినట్లు స్పష్టం అవుతోంది. భారతీయ జనతాపార్టీ విజయానికి ప్రధానంగా ప్రధాని మోడీ, కేంద్రహోంమంత్రి అమిత్‌షాలు ఎక్కువగా ఫోకస్ పెట్టి తెలంగాణలో పాగావేయాలన్న ధృఢసంకల్పమే పార్టీ విజయానికి దోహదం చేసిందని తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీకి గ్రేటర్ పరిధిలోని స్థానాల్లో బ్రేకులు పడటానికి పార్టీ కేడర్ బలహీనపడటం, బిఆర్ఎస్ కేడర్‌లో ఉన్న అసంతృప్తి, నిరాశను సొమ్ముచేసుకోలేకపోవడమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది.ఇక హైదరాబాద్ నియోజకవర్గం అంటేనే మజ్లిస్ పార్టీకి పెట్టని కోట. అదే పట్టు ఇప్పటికీ మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ కొనసాగించారు. హైదరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో కూడా ఆయనకు మెజార్టీ ఓట్లు సాధించారు. తన తండ్రి హయాం నాటి మజ్లిస్ ప్రాభవాన్ని ఇప్పటికీ ఆయన కొనసాగిస్తున్నట్లు ఈ ఎన్నికలు స్పష్టంచేశాయి.

# భాగ్యనగర్ "బాద్‌షా"

**-హైదరాబాద్ పార్లమెంట్‌పై మళ్ళీ మజ్లిస్ జెండా**
**-ఐదోసారి విజయం సాధించిన అసదుద్దీన్ ఓవైసి**

**హైదరాబాద్, జూన్ 4,ప్రభాతవార్త:**

హైదరాబాద్‌లో వరసగా ఐదోసారి ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసి గెలుపొందారు. బిజెపి అభ్యర్థి మాధవీలత పై 3,38,087 లక్షల మెజార్టీతో విజయం సాధించారు. అమె గట్టి పోటీ ఇచ్చినా హైదరాబాద్ ప్రజలు ఓవైసీకే జైకొట్టారు. ఈనియోజకవర్గం ఏర్పడిన నాటినుంచి ఈస్థానంలో కాంగ్రెస్, ఎంఐఎం పార్టీల మధ్య గట్టిపోటీ ఉండేది. కానీ ఈసారి అందుకు భిన్నంగా ఎంఐఎం బిజెపి మధ్యపోటీ నెలకొంది. అందుకు కారణం బిజెపి అభ్యర్థి మాధవీలత తన ప్రచారంతో హైదరాబాద్ స్థానంపై చర్చలు మొదలయ్యాయి. బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు బరిలో ఉన్నా వారు అంతగా ప్రభావం చూపలేకపోయారు. ఈనేపథ్యంలో మజ్లిస్ కంచుకోటను బద్దలుకొట్టి, చరిత్ర తిరగరాస్తుందా అనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా నడిచింది.

### 1984నుంచి ఎంఐఎం అడ్డా..

హైదరాబాద్ నియోజకవర్గం 1951లో ఏర్పాటైంది. అప్పటినుంచి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందగా..1984 నుంచి ఎంఐఎం గెలుస్తూ వస్తుంది. ఈలోక్‌సభ పరిధిలో మలక్‌పేట్, కార్వాన్, గోషామహల్, చార్మినార్, చాంద్రాయణగుట్ట, యాకత్‌పురా, బహదూర్‌పురా అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఆయన మొదటి సారిగా 2004 ఎన్నికల్లో పోటీ చేసి లక్షమెజార్టీతో గెలుపొందారు. 2009, 2014, 2019, ఎన్నికల్లో పోటీ చేసి ఆయనకు హైదరాబాద్ కంచుకోటగా మారింది. ఐదవసారి కూడా ఆయనే ఎన్నికల పోటీలో నిల్చున్నారు.

### నామమాత్రంగానే కాంగ్రెస్ బిఆర్ఎస్ :

ఈఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు బరిలో నిలిచినా నామమాత్రంగానే ఉన్నట్లు అనిపించింది. పోటీమాత్రం మజ్లిస్, బిజెపి మధ్యేనెలకొంది. ఆరెండుపార్టీల వ్యూహ, ప్రతివ్యూహాలతో భాగ్యనగర్ రాజకీయాలు వేడెక్కాయి. అసదుద్దీన్ ఒవైసికి ఈసారి మాధవీలత నుంచి బలమైన పోటీ తప్పదని రాజకీయ పరిశీలకులు భావించారు. బిజెపి నేతలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, హిందుత్వ ఎజెండాను బలంగా ప్రజల్లోకి వెళ్లడంతో మజ్లిస్ పార్టీకోటను బద్దలు కొడుతుందా అనే చర్చలు సాగాయి.

### అసెంబ్లీ ఎన్నికల అనుభవంతో ముందే ప్రచారం ..

అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్ర పోటీని ఎదుర్కొన్న ఎంఐఎం పార్టీ నేతలు ఫలితాలు వెలువడ్డ వెంటనే లోక్‌సభ ప్రచారాన్ని మొదలుపెట్టారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకర్గంలో అభివృద్ధి పనులపై దృష్టి సారించారు. మరోవైపు ప్రధాని మోదీ మత రాజకీయాలు చేస్తున్నారంటూ విమర్శిలు చేస్తూ మైనార్టీల ఓట్లు చీలకకుండా జాగ్రత్త పడ్డారు.ప్రత్యర్థి మాధవీలత ఘాటు విమర్శలను ఎదుర్కొంటూ ప్రచారాన్ని సాగించారు. ఏడు ఎంఐఎం అసెంబ్లీ స్థానాల నుంచి ఎమ్మెల్యేలతో విస్తృతంగా ప్రచారం ఏశారు. దీంతో హైదరాబాద్ తిరిగి ఎంఐఎం గుప్పిట్లోకి వెళ్ళింది. ఇలా ఐదోసారి అసదుద్దీన్ భాగ్యనగర్ బాద్‌షా అయ్యారు.

### పోలైన ఓట్ల వివరాలు ...

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 22,06,654 మంది ఓటర్లు ఉండగా 46.08 శాతం పోలింగ్ నమోదైంది. మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో అసదుద్దీన్ ఓవైసీకి 6,61,987 ఓట్లు రాగా బిజెపి అభ్యర్థి మాధవిలత కు 3,23,894, కాంగ్రెస్ అభ్యర్థి మొహమ్మద్ వలయుల్లా సమీర్‌కు 62,962ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థికి గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌కు 18,641ఓట్లు వచ్చాయి.

# నగరంలో మరో ఏమరుపాటు చోరీ

**హైదరాబాద్, జూన్ 04, ప్రభాతవార్త:** టైరు పంచరైందని చెప్పి కారులో వెళ్తున్న ఒక రైతు నుంచి ఇద్దరు తోడు దొంగలు లక్షల రూపాయల నగదు కాజేసిన ఘటన తాజాగా ఎల్‌బీ నగర్ ప్రాంతంలో చోటు చేసుకుంది. తన బంగారాన్ని బ్యాంకులో కుదవ పెట్టి డబ్బు తీస్కెళ్తున్న రైతు దృష్టిని కారు టైర్ పంచర్ పేరుతో మరలించి, అతడి వద్దనున్న రూ.14.75 లక్షల నగదుని ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు తస్కరించారు. వివరాల్లోకి వెళ్తే, రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతు ఎలగొండ మల్లారెడ్డి(42) వ్యవసాయ పెట్టుబడికి, కుటుంబ అవసరాలకు 22 తులాల బంగారు నగలను హైదరాబాద్ లోవనస్థలిపురం ప్రాంతంలోని బ్యాంకాఫ్ బరోడాలో సోమవారం తాకట్టు పెట్టి డబ్బు తీసుకున్నాడు. తన కారులో తిరుగు ప్రయాణమవు తుండగా, అప్పటికే మాటు వేసి ఉన్న ఇద్దరు తోడు దొంగలు ద్విచక్రవాహనంపై వెంబడిస్తూ, ఎన్‌జీఓ కాలనీ ప్రాంతంలో కారు టైర్ పంచరయిందంటూ మల్లారెడ్డికి చెప్పారు. దాంతో అతడు సమీపంలోని పంచర్ షాపుకు వెళ్తుండగా వెంబడించారు. అక్కడ కారు దిగి పంచర్ చెక్ చేయిస్తున్న మల్లారెడ్డిని ఒక దుండుగడు మాటల్లో పెట్టగా, మరో వ్యక్తి కారులోని డబ్బుల బ్యాగుని గుట్టు చప్పుడు కాకుండా తీసేశాడు. తక్షణమే ఆ ఇద్దరూ అక్కడి నుంచి జారుకున్నారు. ఇది గమనించని బాధితుడు కొద్ది నిమిషాల తరువాత కారులో డబ్బుల బ్యాగు లేదని గుర్తించాడు. వెంటనే తేరుకుని ఎల్బీ నగర్ పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేర కు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తులో భాగంగా ఇది ఏమరుపాటు దొంగల ముఠా పనేనని గుర్తించారు. పక్కా ప్లాన్ ప్రకారమే రెక్కీ వేసి దొంగతనానికి పాల్పడినట్లు అనుమానించారు. బాధితుడి నుంచి ఫిర్యాదు అందు కున్న అనంతరం, ఎల్‌బీ నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, ఏసీపీ కాశీరెడ్డి చోరీ జరిగిన స్థలాన్ని, అతడి కారులో బ్యాగు తస్కరించిన విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. నిందితులని పట్టుకో వడానికి ప్రత్యేక పోలీసు బృందాన్ని నియమిం చగా, సీసీ కెమేరా ఫుటేజ్‌తో పాటు ఇతర ఆధారాలతో గాలింపు చర్యలు చేపట్టారు.



# అనారోగ్యంతో ఎర్రగడ్డ కార్పొరేటర్ మృతి

**యూసుఫ్‌గూడ, జూన్ 04, ప్రభాతవార్త :** జూబ్లిహిల్స్ నియోజక వర్గంలోని ఎర్రగడ్డ డివిజన్ ఏఐఎమ్ఐఎమ్ కార్పొరేటర్ షాహిన్ బేగం మంగళవారం ఉదయం మరణించింది. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న షాహిన్ బేగంను ఏఐజి ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తుండగా మంగళవారం మృతిచెందారు.గతంలో రెండు సార్లు ఈమె భర్త మహ్మద్ షరీఫ్ కాంగ్రెస్ పార్టీనుంచి కార్పొరేటర్‌గా గెలుపొంది ఎర్రగడ్డ డివిజన్‌లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.అతను కూడా ఆరునెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.షాహిన్‌బేగం ఏఐఎమ్ఐఎమ్ పార్టీ నుంచి రెండు సార్లు కార్పొరేటర్‌గా గెలుపొంది ప్రస్తుతం ఎర్రగడ్డ కార్పొరేటర్‌గా ఉన్న ఆమె అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె లేని లోటు పార్టీకి తీరని లోటు అని పలువురు పార్టీ నేతలు ఆమె పార్థివ దేహానికి నివాళులు అర్పించి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# కుటుంబ కలహాలతో వియ్యపురాలిపై దాడి

**-సుత్తితో తలపై మోది దారుణ హత్య**

**సరూర్‌నగర్, జూన్ 4 ప్రభాతవార్త:** కూతురినిచ్చిన కుటుంబంతో ఉన్న కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి వియ్యపురాలిని దారుణంగా హత్య చేశాడు. కూతురును చూడడానికి వచ్చి వియ్యపురాలి తలపై సుత్తితో దాడి చేసి కడతేర్చాడు. ఈ సంఘటన హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మహేశ్వరం మండలం కెసి తాండాకు చెందిన జటావత్ ప్రభు (45) రెండేళ్ళ క్రితం తన కూతురిని అల్మాస్‌గూడ వినాయక హిల్స్‌లో నివస్తున్న కొర్ర జయరాంతో వివాహం జరిపించాడు. అయితే అప్పటి నుండి అల్లుడి కుటుంబంతో ప్రభుకు విభేదాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా మంగళవారం మధ్యాహ్నం తన భార్య శాంతితో కలిసి కూతురును చూడానికి వచ్చారు. ఆ సమయంలో అల్లుడి తల్లి అయిన వియ్యపురాలు కొర్ర లలితతో గొడవ జరిగింది. దీంతో కోపం పట్టలేని ప్రభు ఆమెను తోసివేయగా కింద పడింది. అనంతరం ఆమెపై సుత్తితో దాడి చేసి తలపై మోదాడు. దీంతో లలిత అక్కడికక్కడే మృతి చెందింది. హత్య సమాచారం అందుకున్న మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్ కాశీ విశ్వనాథ్ సిబ్బందితో కలిసి సంఘటనా ప్రాంతానికి చేరుకొని క్లూస్ టీంతో దరా య్యప్తు ప్రారంభించారు.



హతురాలి మృతదేహం వద్ద ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు

# ఆంధ్రాలో అవినీతి అరాచక పాలన ముగిసింది

**టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు సాయిబాబా**

**ముషీరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో అవినీతి, అరాచక పాలన ముగిసిందని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా వ్యాఖ్యానించారు. మంగళవారం జరిగిన ఎన్నికల ఫలితాలలో ఏపీలో తెలుగు దేశం పార్టీ ఘన విజయం సాధించటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా టీడీపీ నగర కార్యాలయంలో సంబురాలు జరుపుకున్నారు. అనంతరం సాయిబాబా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలు తాము ఊహించినట్లుగానే వచ్చాయని, వైసీపీ గూండాలను ఎదిరించి, చంద్రబాబునాయుడికి ప్రజలు మద్దతుగా నిలిచారని అన్నారు. చంద్రబాబునాయుడి నాయకత్వంపై ఆంధ్రా ప్రజలు నమ్మకం ఉంచినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా టీడీపీ బలం పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, పరశురాం, ఎస్.ప్రకాష్, యాదగిరిరావు, విజయ్, మేడిపల్లి శ్యాం, గండికోట విజయ్‌కుమార్, అనూప్ బుగాడి, శ్రీనావాస్, వెంకటస్వామి, డి.చంద్రమోహన్, జోగిందర్‌సింగ్, సి.హెచ్.ప్రదీప్, వంశీకృష్ణ, గౌరీశంకర్, షేక్‌బాబు, యాదవ్, జి.ఎం.రమేష్, సురేందర్‌సింగ్, భవాని శ్రీనివాస్, శర్మ, రామారావు, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

## శ్రీగణేష్‌కు అభినందనలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు



శ్రీగణేష్‌కు అభినందనలు తెలుపుతున్న కాంగ్రెస్ శ్రేణులు

**కంటోన్మెంట్,జూన్ 4 ప్రభాతవార్త:**
కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించినందుకు మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు శ్రీగణేష్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయం సాధించిన శ్రీగణేష్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు జంపనప్రతాప్, మర్రి అమరేందర్ రెడ్డి,బద్రినాథ్ యాదవ్, సంతోష్ యాదవ్, సంకి రవిందర్, తేజ్‌పాల్, సరిత, సదానంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కంటోన్మెంట్‌లో ఊపందుకున్న బిజెపి ..**
కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిజెపి మరింత బలపడింది. బిజెపి అభ్యర్థి డాక్టర్ వంశా తిలక్ 40 వేల 241 ఓట్లు సాధించి 2వ స్థానంలో నిలువడంతో కంటోన్మెంట్‌లో బిజెపి మరింత బలపడిందని ఆ పార్టీ కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ నేతలు సంతోషం వ్యక్తం చేశారు. కంటోన్మెంట్‌లో బిజెపి అభ్యర్థి కొత్త వ్యక్తి అయినప్పటికి ద్వితీయ స్థానంలో నిలువడం గొప్ప విషయమని బిజెపి నాయకులు వ్యక్తం చేస్తున్నారు.

**కంటోన్మెంట్‌లో ఓటమిపాలైన నివేదిత ..**
కంటోన్మెంట్ నియోజకవర్గంలో 5 పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన దివంగత సాయన్నకు నియోజకవర్గలో ఎంతో పట్టు ఉన్నది. అదే విధంగా 2023 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సాయన్న కూతురు లాస్య నందిత 17 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అయితే దురదృష్టవశాత్తూ లాస్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో లోక్ సభ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలు జరిగాయి. దివంగత ఎమ్మెల్యేలు సాయన్న, లాస్యలు మృతి చెందడంతో సానుభూతితో నివేదిత విజయం సాధిస్తారని ఊహించారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అభివృద్ధి పనులు అధికార పార్టీతోనే జరుగుతాయని తెలుసుకున్న బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ అభ్యర్థి విజయానికి శక్తి వంచెన లేకుండా పనిచేయడంతో శ్రీగణేష్ విజయం సాధించారు.

### ఫలించిన శ్రీగణేష్ వ్యూహం . .
కంటోన్మెంట్ నియోజకవర్గంలో గత 16 సంవత్సరాల నుంచి శ్రీగణేష్ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు సేవలు అందించాలని విశ్వ ప్రయత్నాలు చేశారు. గత 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా శ్రీగణేష్ పోటీ చేసి ఓటమిపాలైయ్యాడు. లాస్య మృతి పట్ల ఉప ఎన్నికలు నిర్వహించడంతో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి విజయం సాధించడంతో శ్రీగణేష్ వ్యూహం ఫలించింది.

# ఇది ప్రజా విజయం

**-సహకరించిన ప్రతి ఒక్కరినీ కలుస్తా**
**: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్, జూన్ 4,ప్రభాతవార్త:**
సికింద్రాబాద్ ఎంపిగా తనను గెలిపించడంలో కీలకపాత్ర పోషించిన బిజెపి కార్యకర్తలకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధ్యనవాదాలు తెలిపారు. ఈవిషయం ప్రజా విజయం అన్నారు. తనను ఈప్రాంతం నుంచి ఎంపీగా ఎన్నుకోవడం తన అదృష్టమని తెలిపారు. మంగళవారం ఎంపిగా విజయం సాధించిన అనంతరం సికింద్రాబాద్ ఆర్‌వో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో కిషన్‌రెడ్డి ప్రసంగించారు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఎనిమిది స్థానాలను బిజెపి సాధించడం పట్ల కిషన్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. మండుటెండలను సైతం లెక్క చేయకుండా సమన్వయంతో పనిచేయడం వల్లే సత్ఫలితాలు సాధించగలిగామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల కుట్రలను ప్రజలు తిప్పి కొట్టి బిజెపిని బలపరచారన్నారు. బుధవారం ఉదయం ఢిల్లీలో జరిగే పార్టీ సమావేశానికి వెళ్తున్నానని తాను ఢిల్లీ నుంచి వచ్చాక బిజెపి విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరినీ కలుస్తానన్నారు. రెండో వారంలో నరేంద్రమోదీ హాట్రిక్ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

**మహిళా మోర్చా పాత్ర కీలకం ..**
తన విజయంలో బిజెపి మహిళా మోర్చా, స్థానిక మహిళా కమిటీల పాత్ర కీలకమని కిషన్‌రెడ్డి తెలిపారు. స్థానిక స్వయం సహాయక సంఘాలు, మహిళలకు పార్టీ గురించి తన గురించి వివరించి మంచి ఫలితాలు సాధించేలా కృషి చేశారని తెలిపారు. అలాగే యువమోర్చా, ఓబిసి ,దళిత మోర్చాల కార్యకర్తలు కూడా తన విషయం లో కీలక పాత్ర పోషించారని వీరితోపాటు ఆయా కుల,మత, వివిధ సంఘాల వారు తన విజయానికి తీవ్ర కృషిచేశారని వారందరికీ పేరుపేరున కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



సికింద్రాబాద్ నుంచి లోక్‌సభకు ఎన్నికైన జి.కిషన్‌రెడ్డికి ధ్రువీకరణ పత్రం అందిస్తున్న రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్

## సీతాఫల్‌మండిలో టిడిపి నేతల సంబురాలు



సీతాఫల్‌మండిలో సంబురాలు జరుపుకుంటున్న టీడీపీ నేతలు

**సికింద్రాబాద్, జూన్ 4 ప్రభాతవార్త:**
ఏపీలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో టీడీపీ కూటమి ముందంజలో దూసుకుపోతుండడంతో సికింద్రాబాద్‌లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకుంటున్నారు. సీతాఫల్‌మండిలో టీడీపీ నేతలు సంబురాలు చేసుకున్నారు. చంద్రబాబు నాయుడు ఫోటోకు పాలాభిషేకం చేసి బాణాసంచాలు కాల్చి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పరిటాల విజయ్‌కుమార్, రాపోలు సురేష్, రాజేంద్రప్రసాద్, చిరంజీవి, శశిరేఖ, మధుబాబు, శ్రీనివాస్, రాము, దాసరి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**వైసీపీకి చెంపపెట్టు....**
అసెంబ్లీలో శపథం చేసినట్లుగానే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రిగానే సభలో అడుగుపెట్టబోతున్నాడని టీడీపీ సికింద్రాబాద్ ఇంచార్జి వల్లారపు శ్రీనివాస్ కుమార్ తెలిపారు. సికింద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చాక విపరీత పోకడలతో రాజకీయ ప్రత్యర్థుల్ని బద్ధ శత్రువుల్లా చూడడం, సభా వేదికగా పచ్చి బూతులు తిట్టడం, భౌతిక దాడులు చేయడం, అక్రమంగా పోలీసులు పెట్టడం, వేధించడం లాంటివి ప్రజలు గుర్తించారన్నారు. అధికారంలో ఉన్నవాళ్ళు ఎవరైనా సరే ప్రజా సంక్షేమాన్ని విస్మరించి విపరీత పోకడలకు పాల్పడితే ఇలాంటి పాఠం నేర్పుతామని ఏపీ ప్రజలు మరోసారి రుజువు చేశారన్నారు.

### కంటోన్మెంట్‌లో ....



కంటోన్మెంట్‌లో సంబరాలు జరుపుకుంటున్న టీడీపి నాయకులు,కార్యకర్తలు

**కంటోన్మెంట్,జూన్ 4 ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు దేశం పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ మంగళవారం కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన టిడిపి నాయకులు ఎం. మధుసూదన్, డి.ఆర్.శ్రీనివాస్, కె.ప్రతాప్, మేకల చంద్రశేఖర్, డి.వై.సుదర్శన్, జె.నరిసింగరావ్, నాగరాజు గౌడ్‌లు బాణసంచాలు పేల్చి టీడీపి రాష్ట్ర కార్యాలయానికి వెళ్లి సంబరాలు జరుపుకున్నారు.

### నాంపల్లిలో బిజెపి...



నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సంబురాలు చేసుకున్న బిజెపి నాయకులు,కార్యకర్తలు

**బేగంబజార్,జూన్4ప్రభాతవార్త:**
పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 8చోట్ల బిజెపి పార్లమెంట్ నియోజకవర్గాలలో అభ్యర్దులు ఘన విజయం సాధించడంతో బిజెపి నాయకులు సంబురాలు చేసుకున్నారు.బిజెపి పార్టీకార్యాలయ ఇన్‌చార్జ్ డి.గోపాల్‌జీ,ఇతర బిజెపి నాయకులు టపాసులు కాల్చి,మిఠాయిలను అందచేశారు.ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

### టిడిపి విజయంతో వేడుకలు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి ఘన విజయం సాధించడంతో సంబురాల్లో పాల్గొన్న టిడిపి నాయకులు కె.డి.దినేష్ తదితరులు

**అఫ్జల్‌గంజ్,జూన్4ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు దేశం కూటమి భారీ మెజార్టీతో ప్రజలు తీర్పుఇవ్వడంతో తెలంగాణ టిడిపి రాష్ట్ర కార్యాలయంలో గోషామహల్ నియోజకవర్గానికి చెందిన నాయకులు,కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో అధికారానికి సంబంధించిన ఫలితాలు వెలువడంతో గోషామహల్ నియోజకవర్గం సీనియర్ టిడిపి నాయకులు కె.డి.దినేష్ ఆద్వర్యంలో పార్టీకార్యాలయానికి చేరుకుని సంబురాలు చేసుకున్నారు.జాతీయ టిడిపి నాయకులు ఎం.అరవింద్‌కుమార్‌గౌడ్,బక్కని నర్సింహులను కలిసి అభినందలు తెలిపారు.ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్‌లో బిజెపి శ్రేణులు సంబరాలు



**అత్తాపూర్ జూన్4,ప్రభాతవార్త :**
చేవెళ్ల గడ్డపై బిజెపి జెండా ఎగరవేయడం చాలా సంతోషంగా ఉందని అత్తాపూర్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలువడంతో అత్తాపూర్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు బాణాసంచా కాలుస్తూ,మిఠాయిలు తినిపించుకుంటూ ఘనంగా సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...దేశం అభివృద్ధి సాధించాలంటే అది మోడీతోనే సాధ్యమని మూడోసారి కూడా ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీకే ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు. బిజెపికి ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్‌లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరూ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి సులిగే వెంకటేష్, సత్యనారాయణ,స్టార్ చిన్ని సరిత విజయ్,వెంకట్ రెడ్డి,జిత్తు సతీష్, గురుప్రీత్ సింగ్,సోను,తదితరులు పాల్గొన్నారు.

### కెపిహెచ్‌బి కాలనీ తెలుగుదేశం శ్రేణుల్లో ఉత్సాహం..



ఆనందోత్సాహాల మధ్య సంబరాలు చేసుకుంటున్న టీడీపీ, జనసేన శ్రేణులు

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 4, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బీజేపీ కూటమి విజయదుందుభి మోగించిన సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం కెపిహెచ్‌బి ఫేజ్ 3, రమ్య గ్రౌండ్, టెంపుల్ బస్టాప్ వద్ద తెలుగుదేశం నాయకులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. ప్రజల తీర్పుతో ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో మహాకూటమి భారీ విజయం సాధించడం శుభ పరిణామం అని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తేదేపా, జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### కొండా విశ్వేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నేతలు



**అత్తాపూర్ జూన్4,ప్రభాతవార్త :** చేవెళ్ల బిజెపి అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుపొందిన కొండా విశ్వేశ్వర్ రెడ్డిని రాజేంద్రనగర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, విజయ్ కుమార్‌లు కలిశారు. మంగళవారం కౌంటింగ్ కేంద్రం నుండి బయటకు వచ్చిన కొండా విశ్వేశ్వర్ రెడ్డిని నాయకులు మల్లారెడ్డి,విజయ్‌లు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చేవెళ్ల బిజెపి అభర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలువడం సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా కేంద్రంలో మూడోసారి ప్రధాన మంత్రి మోడీనే ఉండాలని ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు.

### శామీర్‌పేట ఉమ్మడి మండలంలో బిజెపి నేతల వేడుకలు
శామీర్‌పేట, జూన్ 4, ప్రభాతవార్త : మల్కాజ్‌గిరి ఎంపిగా ఈటల రాజేందర్ భారీ మెజార్టీతో విజయం సాధించటంతో బిజెపి శ్రేణులు ఉత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం రాత్రి శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల్లో బిజెపి శ్రేణులు మల్కాజ్‌గిరి ఎంపిగా ఈటల రాజేందర్ విజయం సాధించటంతో టపాసులు పేల్చి విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల్లో బిజెపి శ్రేణులలో ఈటల గెలుపు బిజెపికి మరింత బలం చేకూర్చిందని పలువురు నాయకులు పేర్కొన్నారు.మల్కాజ్‌గిరి ఎంపిగా ఈటల రాజేందర్ గెలుపొందటం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని పలువురు పేర్కొన్నారు.



చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఎంపిగా గెలుపొందిన విశ్వేశ్వర్‌రెడ్డిని అభినందించి మిఠాయిలు తినిపిస్తున్న మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోలక శ్రీనివాస్‌రెడ్డి
( మైలార్‌దేవ్‌పల్లి,ప్రభాతవార్త )

# మల్కాజ్‌గిరి ఎంపిగా ఈటల రాజేందర్

**-3,91,475ఓట్ల భారీ మెజార్టీతో గెలుపు..**
**-ప్రతి రౌండ్‌లోనూ మొదటి నుంచి చివరి 21వ రౌండ్ వరకు బిజెపి ఆధిక్యత**
**-ఉత్సాహంలో బిజెపి శ్రేణులు**
**-హోళీ మేరి కళాశాలలో జరిగిన ఓట్ల లెక్కింపు**



మల్కాజ్‌రిగి ఎంపి ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా మల్కాజ్‌గిరి ఎంపిగా ఈటల రాజేందర్ గెలుపొందినట్లు సర్టిఫికెట్‌ను అందుకున్న దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 4, ప్రభాతవార్త**
మల్కాజ్‌గిరి ఎంపిగా బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. మల్కాజ్‌గిరి ఎంపిగా బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ 3,91,475ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం అతిపెద్దది కావటం, బిజెపి నుంచి భారీ మెజార్టీతో ఎంపిగా ఈటల రాజేందర్ గెలుపొంది రికార్డు సృష్టించారు. మొదటి నుంచి ప్రతి రౌండ్‌లోనూ 21వ రౌండ్ వరకు కూడ బిజెపి ఆధిక్యత సాధిస్తూ ఈటల రాజేందర్ రాణించారు. ప్రతి రౌండ్‌లోనూ మొదటి స్థానంలో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్, రెండవ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి పి.సునీతమహేందర్‌రెడ్డి, మూడవ స్థానంలో బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు ప్రతి రౌండ్‌లోనూ ఆయా స్థాయిలో అభ్యర్థులు నిలిచారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని బోగారంలో హోళీ మేరి కళాశాలలో మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల కౌంటింగ్ (ఓట్ల లెక్కింపు) జరిగింది. ఉదయం 8గంటలకు పోస్టల్ ఓట్ల లెక్కింపు, అదే విధంగ ఈవిఎంల ఓట్ల లెక్కింపు కొనసాగింది. మల్కాజ్‌గిరి ఎంపి నియోజకవర్గంలోని మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్, ఎల్‌బినగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు జరిగింది. ఓట్ల లెక్కింపు నియోజకవర్గాల వారీగ కొనసాగినప్పటికీ మల్కాజ్‌గిరి ఎంపి ఓట్ల లెక్కింపు 21 రౌండ్స్‌గా ఈవిఎంల ఓట్ల లెక్కింపు కొనసాగింది. ప్రత్యేకంగ పోస్టల్ ఓట్ల లెక్కింపు కొనసాగించారు. మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల ఓట్ల లెక్కింపులు రౌండ్ వారిగ బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులకు ఈవిఎంల ద్వారా లభించిన ఓట్ల వివరాలు వరుసగ ఇలా ఉన్నాయి. మొదటి రౌండ్‌లో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌కు 51,438ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి పి.సునీతమహేందర్‌రెడ్డికి 32,892ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి 17,697ఓట్లు లభించాయి. 2వ రౌండ్‌లో బిజెపికి 1,01,982ఓట్లు, కాంగ్రెస్‌కు 62,197ఓట్లు, బిఆర్ఎస్‌కు 33,097ఓట్లు, 3వ రౌండ్‌లో బిజెపికి 1,53,384ఓట్లు, కాంగ్రెస్‌కు 90,641ఓట్లు, బిఆర్ఎస్‌కు 46,102ఓట్లు, 4వ రౌండ్‌లో బిజెపికి 2,02,101ఓట్లు, కాంగ్రెస్‌కు 1,19,388ఓట్లు, బిఆర్ఎస్‌కు 61,648ఓట్లు, 5రౌండ్‌లో బిజెపికి 2,49,962ఓట్లు, కాంగ్రెస్‌కు 1,50,017ఓట్లు, బిఆర్ఎస్‌కు 76,726ఓట్లు, 6రౌండ్‌లో బిజెపికి 2,97,160ఓట్లు, కాంగ్రెస్‌కు 1,79,597ఓట్లు, బిఆర్ఎస్‌కు 90,795ఓట్లు,7వ రౌండ్‌లో బిజెపికి 3,44,283ఓట్లు, కాంగ్రెస్‌కు 2,10,500ఓట్లు, బిఆర్ఎస్‌కు 1,05,206ఓట్లు, 8వ రౌండ్‌లో బిజెపికి 3,92,533ఓట్లు, కాంగ్రెస్‌కు 2,41,722ఓట్లు, బిఆర్ఎస్‌కు 1,22,584ఓట్లు, 9వ రౌండ్‌లో బిజెపికి 4,40,649ఓట్లు, కాంగ్రెస్‌కు 2,66,893ఓట్లు, బిఆర్ఎస్‌కు 1,36,203ఓట్లు, 10వ రౌండ్‌లో బిజెపికి 4,89,375ఓట్లు, కాంగ్రెస్‌కు 2,95,856ఓట్లు, బిఆర్ఎస్‌కు 1,50,857ఓట్లు, 11వ రౌండ్‌లో బిజెపికి 5,31,856ఓట్లు, కాంగ్రెస్‌కు 3,27,080ఓట్లు, బిఆర్ఎస్‌కు 1,65,337ఓట్లు, 12వ రౌండ్‌లో బిజెపికి 5,74,232ఓట్లు, కాంగ్రెస్‌కు 3,56,447ఓట్లు, బిఆర్ఎస్‌కు 1,77,689ఓట్లు, 13వరౌండ్‌లో బిజెపికి 6,17,670ఓట్లు, కాంగ్రెస్‌కు 3,91,446ఓట్లు, బిఆర్ఎస్‌కు 1,92,717ఓట్లు, 14వ రౌండ్‌లో బిజెపికి 6,59,174ఓట్లు, కాంగ్రెస్‌కు 4,26,115ఓట్లు, బిఆర్ఎస్‌కు 2,06,579ఓట్లు, 15వ రౌండ్‌లో బిజెపికి 7,09,371ఓట్లు, కాంగ్రెస్‌కు 4,57,520ఓట్లు, బిఆర్ఎస్‌కు 2,21,618ఓట్లు, 16వ రౌండ్‌లో బిజెపికి 7,61,675ఓట్లు, కాంగ్రెస్‌కు 4,82,070ఓట్లు, బిఆర్ఎస్‌కు 2,34,839ఓట్లు, 17వ రౌండ్‌లో బిజెపికి 8,12,894ఓట్లు, కాంగ్రెస్‌కు 5,06,592ఓట్లు, బిఆర్ఎస్‌కు 2,48,073ఓట్లు, 18వ రౌండ్‌లో బిజెపికి 8,57,874ఓట్లు, కాంగ్రెస్‌కు 5,28,871ఓట్లు, బిఆర్ఎస్‌కు 2,60,699ఓట్లు, 19వ రౌండ్‌లో బిజెపికి 9,04,454ఓట్లు, కాంగ్రెస్‌కు 5,50,997ఓట్లు, బిఆర్ఎస్‌కు 2,73,779ఓట్లు, 20వ రౌండ్‌లో బిజెపికి 9,45,655ఓట్లు, కాంగ్రెస్‌కు 5,73,639ఓట్లు, బిఆర్ఎస్‌కు 2,86,755ఓట్లు, 21వ రౌండ్‌లో బిజెపికి 9,77,757ఓట్లు, కాంగ్రెస్‌కు 5,91,499ఓట్లు, బిఆర్ఎస్‌కు 2,97,636ఓట్లు లభించాయి. 21రౌండ్లలో మాత్రం ఈటల రాజేందర్ 3,86,258ఓట్ల మెజార్టీ వచ్చింది. అయితే పోస్టల్ ఓట్ల లెక్కింపు తరువాత ఆ ఓట్లు కలిపి మొత్తం ఓట్లు బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌కు 9,91,042ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి పి.సునీతమహేందర్‌రెడ్డికి 5,99,567ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి 3,00,486ఓట్లు లభించాయి. బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ 3,91,475ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. సమీప కాంగ్రెస్ అభ్యర్థి పి.సునీతమహేందర్‌రెడ్డిపై ఈటల రాజేందర్ గెలుపొందారు. తరువాత మల్కాజ్‌గిరి ఎంపిగా గెలుపొందిన బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా గెలుపొందిన సర్టిఫికెట్‌ను అందుకున్నారు. దీనిలో నూతన ఎంపి ఈటల రాజేందర్‌తో పాటు జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి కార్యవర్గసభ్యులు సుదర్శన్‌రెడ్డి,బుద్ధి శ్రీనివాస్, మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్ యాదవ్,పలువురు నాయకులు ఉన్నారు.

# సందడిగా మారిన కూకట్‌పల్లి బిజెపి కార్యాలయం

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 4, ప్రభాతవార్త**
మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజార్టీతో విజయం సాధించిన ఈటెల రాజేందర్ విజయానికి చిహ్నంగా కూకట్‌పల్లి అసెంబ్లీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సంబరాలలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు మిఠాయి తినిపించుకుని, పటాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం నృత్యాలతో అలరించి తమ గెలుపుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఈటెల రాజేందర్ భారీ మెజార్టీతో గెలవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. దేశంలో మరోమారు ప్రజలు మోడీ ప్రభుత్వానికే పట్టం కట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి మాధవరం కాంతారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్య ప్రకాష్‌రావు, ఆర్షణపల్లి సూర్యారావు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



సంబరాలు నిర్వహిస్తున్న బీజేపీ శ్రేణులు

## సైక్లింగ్‌తో ఆరోగ్యకరమైన జీవనశైలి

**-మిస్టర్ వరల్డ్ సిల్వర్ మెడలిస్ట్ మీర్ మోతేషామ్**

**హైదరాబాద్, జూన్ 4,ప్రభాతవార్త:** సైక్లింగ్ ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదం చేస్తుందని మిస్టర్ వరల్డ్ సిల్వర్ మెడలిస్ట్ మీర్ మోతేషామ్ అన్నారు. వరల్డ్ సైకిల్‌డే సందర్భంగా ఎలక్ట్రిక్ సైకిళ్ల ఆవిష్కర్త ఎజైకిల్ ఆధ్వర్యంలో ప్రెస్టీన్‌ప్రైమ్ మాల్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎజైకిల్ సిఈవో శ్రీనివాస్.డితో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవితంలో ,శిక్షణతోపాటు సైక్లింగ్‌కూడా ఒక ముఖ్యమైన భాగం అన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన సైక్లింగ్ ర్యాలీలో అన్ని వయస్సులకు చెందిన సైక్లింగ్ ప్రియులు పాల్గొని ఆరోగ్య ప్రయోనాలను వివరించారు. అలాగే సైక్లింగ్ భద్రత నిర్వాహణ, ఎలక్ట్రిక్ సైకిళ్ల ప్రయోజనాలపై వర్క్‌షాప్ నిర్వహించారు.

## ఘనంగా ఎల్లమ్మ కల్యాణం

**తలకొండపల్లి, 4 జూన్ ప్రభాతవార్త** తలకొండపల్లి మండల వెల్జాల్ గ్రామంలో రజక కులస్తులు ఎల్లమ్మ కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్‌ను సంఘం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య గిరి శతాక్షి శ్రీను శ్రీరామ్ తదిత రులు పాల్గొన్నారు.

## ఎంపిగా డికె అరుణ గెలుపు పట్ల హర్షం

**నందిగామ, 4 జూన్ ప్రభాతవార్త** మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీచేసి గెలుపొందిన బిజెపి అభ్యర్థి డికె అరుణ గెలుపుపట్ల పలువురు బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నువ్వా నేనా అనే రీతిలో ఆద్యంతం ఉత్కంఠబరితంగా సాగిన పోటీలో బిజెపి అభ్యర్థి డికె అరుణ గెలుపు పట్ల నందిగామ మండల బిజెపి గిరిజ మోర్చా అధ్యక్షుడు హేమంత్ నాయక్ బిజెపి నేత మెగావత్ పాండు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.

## గౌడ్‌ల అభ్యున్నతికి కృషి : వెంకటేశ్‌గౌడ్

**షాబాద్, జూన్ 4, ప్రభాతవార్త :** గౌడులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా గౌడ సంఘం ఎప్పుడు కృషి చేస్తుందని ఆ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని నాగర్ కుంట గ్రామానికి కళాల్ కిష్టప్పగౌడ్(66) అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం ఆయన కుటుంబ సభ్యులకు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేశారు. గౌడ పొదుపు సంఘం అధ్యక్షుడు శివలింగంగౌడ్, సభ్యులతో కలిసి మృతుని కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. సంఘం తరపున కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మండల పరిధిలోని గౌడ కులస్తులందరూ సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. నాయకులు గజేంద్రగౌడ్, ఆశోక్‌గౌడ్, ప్రభాకర్‌గౌడ్, గణేష్‌గౌడ్, సాయిగౌడ్, నర్సింలుగౌడ్, మల్లిఖార్జున్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## కల్వర్టుపై ఆర్టీసి బస్సు బోల్తా..

**బస్సులో ప్రయాణికులు సురక్షితం**
**ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం**

**కోట్‌పల్లి,జూన్ 04 ప్రభాతవార్త;** వికారాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బైకును ఢీకొని లింగంపల్లి చౌరస్తా వద్ద బోల్తా పడిన సంఘటన కోట్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం నాడు సాయంత్రం చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. ధారూర్ మండలం కుక్కింద గ్రామానికి చెందిన కొనేటి అంజయ్య వయస్సు (45) రాంపూర్ వైపు నుంచి కోట్‌పల్లి వస్తుండగా వికారాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కోట్‌పల్లి నుంచి వికారాబాద్ వెళ్ళుతున్న క్రమంలో లింగంపల్లి చౌరస్తా వద్ద బైక్‌పై వస్తున్న అంజయ్య బస్సుకు ఎదురుగా రావడంతో అతని తప్పించబోయి పక్కనే ఉన్న కల్వార్టు ఢీకొని బస్సు బోల్తా పడింది. బస్సు ఉన్న ప్రయాణీకులు సుమారు 42, మంది ఉన్నారు. బస్సులో ఉన్నవారికి ఎలాంటి ప్రమాధం జరగలేదని అందరు సురక్షితంగా ఉన్నారని బైక్‌పై ఉన్న వ్యక్తి మాత్రం బస్సు బలంగా ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు అవ్వడంతో వెంటనే వైద్య నిమిత్తం కోసం అంబులెన్స్‌లో తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందడం జరిగిందని కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై స్రవంతి పేర్కొన్నారు,

## విద్యుత్ షాక్‌తో పశువుల మృతి

**కొడంగల్,జూన్ 4ప్రభాతవార్త** విద్యుత్ షాక్ తగిలి పశువుల మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని సంగాయిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధిత రైతుల కథనం మేరకు..గ్రామంలో గాలివాన బీభత్సంతో కరెంట్ స్థంబాలు విరిగిపడ్డాయి.కరెంటు తీగలు నేలపై పడడంతో విద్యుత్ షాక్ తగిలి రెండు ఆవులు,రెండు గేదెలు మృత్యు వాత పడ్డాయని రైతులు వాపోయారు.విద్యుత్ స్థంబాలు విరిగిపడిన విషయమై విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించినా పట్టించు కోలేదని గ్రామస్థులు ఆరోపించారు.మృతిచెందిన పశువుల విలువ సుమారు రూ.4లక్షల వరకు ఉంటుందని,ప్రభుత్వం తమను ఆదుకో వాలని బాధిత రైతులు కోరారు.

### ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిని సన్మానించిన సిఎల్ శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి, 4 జూన్ ప్రభాతవార్త** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గెలుపొందిన నవీన్‌రెడ్డికి కల్వకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ జడ్పి కోఆప్షన్ మాజీ బూర్ రహేమాన్ నాయకులు దస్తగిరి శ్రీరామ్ మహేష్‌పాల్గొన్నారు.

## ఎల్ఐజిలో కౌటికె విఠల్ ఉత్తమ ప్రతిభ

**చిక్కడపల్లి, జూన్ 4 (ప్రభాతవార్త):** ఫిబ్రవరి 2023-24 ఆర్థిక సంవత్సరంలో సిఎల్ఐఎ క్వాలిఫైయర్‌గా దక్షిణభారత దేశంలోనే భారతీయ జీవిత బీమా సంస్థ(ఎల్ఐసి) స్టార్ ప్లాటినం బ్రిగేడ్ అవార్డు సొంతం చేసుకున్న వ్యక్తి కౌటికె విఠల్ అని ఆ సంస్థ సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్‌పశంసించారు. మంగళవారం జరిగిన అభినందన సభలో అధికారులు ప్రశంసించి సత్కరించారు. రెటింపు ఉత్సాహంతో ముమ్ముందు ఎల్ఐసి సంస్థలో ఉత్తమప్రతిభ కనబర్చాలన్నారు. ఎల్ఐజి జెండాను రెపరెపలాడే విధంగా డివిజన్ పరిధిలో మాలో ఒకరిగా స్థిరమైన, సానుకూల పనితీరు కనబర్చడం సంతోషంగా ఉందన్నారు.

## రాష్ట్రం, దేశంలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ స్థానాలు రావడం శుభపరిణామం

### -టిపిసిసి ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్వర్

**చిక్కడపల్లి, జూన్ 4 (ప్రభాతవార్త):** కంటోన్మెంట్ ఉప ఎన్నికతో పాటు రాష్ట్రంలో 8 లోకసభ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఉన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలే నిదర్శనమని టిపిసిసి ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్వర్ అభిప్రాయపడ్డారు. దేశ వ్యాప్తంగా జరిగిన ఎన్నికల ఫలితాలపై బాగ్‌లింగంపల్లిలో ఆయన మాట్లాడుతూ నైతికంగా ఇండియా కూటమి విజయం సాధించిందని అన్నారు. ఇది ప్రజలు ఇచ్చిన తీర్పు అని, 2024 ఎన్నికల్లో ఏ పార్టీకి మెజారిటీ రాలేదని అన్నారు. దేశ ప్రజలు మోదీని వ్యతిరేకించినట్లు స్పష్టమైందని, దేశ వ్యాప్తంగా ఎన్నికల సమయంలో బిజెపి ఎన్ని అడ్డంకులు సృష్టించినా కూడా విజయం వరించిందని, ఈ ఎన్నికల తీర్పు మోదీకి నైతిక ఓటమి అని అన్నారు. ప్రధానంగా రాహుల్‌గాంధీ పోటీచేసిన రెండు స్థానాల్లో ఆయన గెలిచారన్నారు. రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడోయాత్ర, భారత్ న్యాయ్ యాత్ర వల్ల ప్రజల్లో మంచి స్పందించిందని, ఈ యాత్రల వల్లనే ఫలితాలు ఈ విధంగా వచ్చాయన్నారు. ఈ యాత్రలకు మోదీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినాప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారన్నారు. రాహుల్‌యాత్రలు కాంగ్రెస్ పార్టీకి మైలేజ్ తెచ్చాయని, బిజెపి ప్రభుత్వం అధికార గర్వంతో ఎన్నో వ్యవస్థలను ధ్వంసం చేసిందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కట్టుబడి ఉంటుందన్నారు.

## దేశ ప్రజలంతా మోడీకి తిరిగి పట్టం కట్టారు

### -ముషీరాబాద్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ అభ్యర్థి పూస రాజు



మిఠాయిలను పంపిణీ చేస్తున్న ముషీరాబాద్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ అభ్యర్థి, బిజెపి ఓబీసీ జాతీయ కార్యవర్గసభ్యుడు పూస రాజు తదితరులు

**చిక్కడపల్లి, జూన్ 4 (ప్రభాతవార్త):** సికింద్రాబాద్ లోకసభ బిజెపి అభ్యర్థి జి.కిషన్‌రెడ్డిని ప్రజలు తిరిగి ఆదరించి అద్భుతమైన మెజారిటీని అందించారని ముషీరాబాద్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ అభ్యర్థి, బిజెపి ఓబీసీ జాతీయ కార్యవర్గ సభ్యుడు పూస రాజు అన్నారు. మంగళవారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన సంబురాల్లో పూస రాజు పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా హవా కొనసాగిందని, ప్రజలంతా బిజెపి వైపే ఉన్నారని, ఎన్డీఏ కూటమి తిరిగి అధికారంలోకి రావడం ఖాయమైపోయిందని అన్నారు. మోదీ మూడవసారి ప్రధానమంత్రి అవడం ఖాయమన్నారు.

## జగన్‌రెడ్డి అహంకారానికి ప్రజలు చరమగీతం పాడారు

**సైఫాబాద్, జూన్ 4 (ప్రభాతవార్త):** మితిమీరిన అహంకారం, అబద్దాలు, కులాల మధ్య చిచ్చుపెట్టి, మత విద్వేషాలను రెచ్చగొట్టి రాక్షస పాలన అందించిన ఏపి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌రెడ్డికి ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు విమర్శించారు. ఉచితాలతో ప్రజలు తనకు ఓట్లు వేస్తారని వీర్రవీగి భ్రమల్లో పడిన జగన్‌రెడ్డికి కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చరమగీతం పాడారని ఆయన ఎద్దేవ చేశారు. టిడిపి, జనసేన, బిజెపి మహా కూటమి అఖండ మెజారిటి సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. టిడిపి నేత ఎన్.చంద్రబాబునాయుడు, జనసేన నేత పవన్‌కళ్యాణ్, బిజెపి నేతలకు ఆయన అభినందనలు తెలియజేశారు. ప్రజల కోరికలకు అనుగుణం పాలన కొనసాగించి, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడి ప్రజల మన్ననలను పొందాలని ఆయన వారికి విజ్ఞప్తి చేశారు. సూచించారు.

## కూటమి ఊహించిన ఫలితాలను సాధించడం పట్ల హర్షం

**సైఫాబాద్, జూన్ 4 (ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల్లో ఊహించిన ఫలితాలను తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి విజయ పరంపర మ్రోగించడం పట్ల తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి జె.దశరథ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఫలితాలు జగన్‌రెడ్డి పాలనకు చెప్పుపెట్టువంటిదని, జగన్‌రెడ్డి చేసిన తప్పిదాలు వల్లనే ప్రజలు తగిన బుద్దిచెప్పారని ఆయన నిశితంగా విమర్శించారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు నిండు శాసన సభలో అవమానపరిచి, అన్యాయంగా జైలుకు పంపిని సంఘటన జగన్‌రెడ్డి మెడకు చుట్టుకుందని, అందుకే ప్రజలు సరైన బుద్ది చెప్పారన్నారు. రాబోయే రోజుల్లో కూడా తెలంగాణ రాష్ట్రంలో టిడిపి మరింతగా బలోపేతం చేస్తామన్నారు.

## అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారు : శ్రీధర్

**సైఫాబాద్, జూన్ 4 (ప్రభాతవార్త):** సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం ఓటర్లు అభివృద్ధికి పట్టం కట్టి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని గెలిపించారని బిజెపి ఓబిసి మోర్చా హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ చెప్పారు. కిషన్‌రెడ్డి విజయం సాధించడంతో హిమాయత్‌నగర్ డివిజన్‌లో బిజెపి కార్యకర్తలు మిఠాయిలను పంపిణీ చేశారు. గత ఐదేళ్ళలో కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ఇది ప్రజా విజయమని ఆయన కొనియాడారు. కిషన్‌రెడ్డికి ఆయన అభినందనలు తెలియజేశారు.

## బిజెపికి మద్దతుగా నిలిచిన ముషీరాబాద్



హర్షం వ్యక్తం చేస్తున్న బీజేపీ శ్రేణులు

**ముషీరాబాద్, జూన్ 4, (ప్రభాతవార్త):** సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ముషీరాబాద్ నియోజకవర్గ ప్రజలు బీజేపీకే మద్దతుగా నిలిచారు. మంగళవారం దోమలగూడలోని ఏవీ కళాశాలలో జరిగిన ఎన్నికల లెక్కింపు కార్యక్రమం ఉదయం 8 గంటలకు ప్రారంభం అయింది. మొత్తం 20 రౌండ్లలో జరిగిన లెక్కింపులో మొదటి రౌండ్ నుండి చివర వరకు సికింద్రాబాద్ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి ఆధిక్యంలో కొనసాగారు. ముషీరాబాద్ నియోజకవర్గం నుండి మొత్తం 1,47,995 ఓట్లు పోలవగా బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డికి 77,116 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు 49,435 ఓట్లు, బీఆర్ఎస్‌కు 21,444 ఓట్లు వచ్చాయి. ముషీరాబాద్ నియోజకవర్గం నుండి బీజేపీకి 27,681 ఓట్ల మెజారిటీ రావటం పట్ల ముషీరాబాద్ బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్‌రాం, సలంద్రి శ్రీనివాసయాదవ్, భరత్‌గౌడ్, వెంకటేష్, నవీన్‌గౌడ్, మహేందర్‌బాబు, గడ్డం నవీన్ పాల్గొన్నారు.

# ఈటల గెలుపుతో కుత్బుల్లాపూర్‌లో అంబరాన్నంటిన సంబరాలు



చింతల్ డివిజన్‌లో రాష్ట్ర నాయకులు కొట్టే రాజా సదానంద్ ఆధ్వర్యంలో ఈటెల గెలుపు సందర్భంగా సంబరాలు

**కుత్బుల్లాపూర్, జూన్ 4 (ప్రభాతవార్త)**

మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానం నుండి భారతీయ జనతాపార్టీ అభ్యర్థిగా పోటీచేసి భారీమెజార్టీతో ఈటెల రాజేందర్ గెలుపొందటంతో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో సంబరాలు అంబరాన్నంటాయి. టివిలకు అతుక్కుపోయిన ప్రజలు, కార్యకర్తలు రౌండ్, రౌండ్‌ను ఉత్కంఠగా ఎదురుచూస్తూ మెజార్టీ పెరుగుతున్న తీరును చూసి ఊపిరిపీల్చుకున్నారు. మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానంలో బిజెపి నుండి ఈటెల రాజేందర్ పోటీచేయగా కాంగ్రెస్ పార్టీనుండి పట్నం సునితా మహేందర్‌రెడ్డి, బారాస నుండి రాగిడి లక్ష్మారెడ్డి పోటీలో దిగగా మొదటినుండి ఓటర్లు ఈటెల పట్ల ప్రత్యేకత సానుకూలతను ప్రదర్శిస్తూ వచ్చారు. మొత్తం మల్కాజ్‌గిరి లోక్‌సభ పార్లమెంట్ నియోజకవర్గ పరిధినుండి సుమారు 3,86,258 ఓట్ల ఆదిఖ్యతతో వుండగా చివరిరౌంట్‌వరకు కౌంటింగ్ వివరాలు అధికారులు ఇంకా ప్రకటించలేదు. భారతదేశంలోనే అత్యధిక ఓటర్లను కలిగిన లోక్‌సభ నియోజకవర్గంగా రూపొందుకున్న మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఒక ప్రత్యేకత సంతరించుకుంది. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో సుమారు 7లక్షల ఓటర్లతో కుత్బుల్లాపూర్ రూపుదిద్దుకుంది. ఫలితాలు మధ్యాహ్నం లోపే వెలువడటంతో కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల బిజెపి నాయకులు, కార్యకర్తలతో పాటు దుండిగల్ గండిమైసమ్మ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపాలిటీ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌పరిధిలలో భారతీయ జనతాపార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున రోడ్లపైకివచ్చి మిఠాయిలు పంచిపెట్టి బాణాసంచాపేల్చి ఈటెల రాజేందర్ జిందాబాద్, బిజెపి జిందాబాద్ అంటూ నినాదాలుచేసి నృత్యాలు చేశారు. బిజెపి ఓబిసి మోర్చా మేడ్చెల్‌జిల్లా ఉపాధ్యక్షులు నందనం దివాకర్, నాయకులు పరువవేణు, రంగా శ్రీనివాస్‌గౌడ్‌ల నాయకత్వంలో రంగారెడ్డినగర్ ప్రధాన వీధులలో పార్టీనినాదాలు చేస్తూ మిఠాయిలు పంపిచెట్టారు. చింతల్ డివిజన్ బిజెపి నాయకులు రాజాసదానంద్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఊరేగింపులో ప్రజలకు అభివాదాలు తెలిపారు.

# గానసభ మూలవిరాట్టు కళాసుబ్బారావు : కె.వి.రమణాచారి



'జయహనుమంత' గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న కె.వి.రమణాచారి, చిత్రంలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి తదితరులు

**చిక్కడపల్లి, జూన్ 4 (ప్రభాతవార్త):**

త్యాగరాయ గానసభ మూలవిరాట్టు కళాసుబ్బారావు అని విశ్రాంత ఐఎఎస్ అధికారి, పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. త్యాగరాయ గానసభ 58వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రెండవ రోజు మంగళవారం రాత్రి బాలసుష్మాదేవిచే వీణావాదన,సంగీత కార్యక్రమంతో పాటు తులసి బృందంచే నృత్య ప్రదర్శన 'జయహనుమంత' గ్రంథావిష్కరణ కార్యక్రమం గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరై కె.వి.రమణాచారి ఈ గ్రంథాన్ని ఆవిష్కరించడంతో పాటు అద్భుతంగా సంగీత కార్యక్రమం నిర్వహించిన కళాకారులను ఘనంగా సత్కరించి అభినందించారు. డాక్టర్ కె.వి.రమణాచారి మాట్లాడుతూ త్యాగరాయ గానసభ 58 ఏళ్లంటే సంతోషపడాలన్నారు. త్యాగరాయ గానసభ కళామయం చేసిన గొప్ప కళావిఎస్.జనార్ధనమూర్తికే దక్కుతుందన్నారు. గానసభ వ్యవస్థాపకులు కళాసుబ్బారావు సౌజన్యం,స్నేహతత్వం అందరితో కలుపుకుని ముందుకు సాగారని అన్నారు. కళాసుబ్బారావు ఆశయాలను పూర్వ అధ్యక్షుడైన కళావేంకట దీక్షితులు కొనసాగించారని, ఈ ప్రాంగణం కళాకారులకు విరాజిల్లుతోంని, కాని నేడు ఈ ప్రాంగణం మూడు పువ్వులు ఆరుకాయలుగా, నిత్యకళ్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతోందన్నారు. కళాసుబ్బారావు అందరిని కలుపుకునిపోవడంతో సమన్వయం, స్నేహంగా ఉంటూ శ్రీరామరక్షగా నిలిచారన్నారు. గానసభలో నాలుగు వేదికల్లో కళాప్రదర్శనలతో కళామయంగా మారిందన్నారు. గానసభ వ్యవస్థాపకులు కళాసుబ్బారావు, అనంతరం కళావెంకట దీక్షితులు బాటలో ప్రస్తుత అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి ఆదర్శతత్వం, చాకచక్యం, ఔధ్యార్యం, సమానత్వం, వారిని మించి వకృత్వం సంపాదించారన్నారు. అందరిని కలుపుకుని పోయే వ్యక్తిత్వం జనార్ధనమూర్తి అన్నారు. త్యాగరాయ గానసభ నిర్వహణలో ఉచితంగా నిరుపేద కుటుంబాలకు వివాహాలు నిర్వహించుకునే అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. మంచి పనిచేస్తే అందరు అభినందనలు తెలపాలన్నారు. గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి మాట్లాడుతూ గుండవరపు హన్మంతరావు సహకారంతో గానసభ నిర్మాణం జరిగిందన్నారు. ఎందరో వివిధ రంగాలకు చెందిన కళాకారులు తొలి ప్రదర్శన గానసభలో ఇచ్చి దేశవిదేశాల్లో ప్రదర్శనలకు వెళ్లేవారన్నారు. డాక్టర్ కె.వి.రమణాచారి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శిగా ఉన్న సమయంలో గానసభకు ఎంతగానో అండదండలు అందించారన్నారు. ఈ సందర్భంగా సంగీత కళాకారులు సుష్మ, తులసీలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గానసభ పాలకమండలి సభ్యుడు బండి శ్రీనివాస్, భిమిడిపాటి ఉష తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి బలుపు, అహం, పొగరు వల్లనే వైసిపి దారుణ ఓటమి

### -ఓసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి హెచ్చరిక

**సైఫాబాద్, జూన్ 4 (ప్రభాతవార్త):**

ఎపిలో వైఎస్ఆర్‌సిపి నేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బలుపు, అహం, పొగరు వల్లనే దారుణంగా ఆ పార్టీ ఓటమిని చవిచూసిందని ఓసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కరుణాకర్‌రెడ్డి నిశితంగా విమర్శించారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో ఇదే తరహాలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఓటమి పాలైనా జగన్‌రెడ్డి మాత్రం తన వైఖరిని మార్చుకోకుండ తాడేపల్లి ప్యాలెస్‌కు అంకితమై ప్రజలను విస్మరించడం జరిగిందని మంగళవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆరోపించారు. సామాజిక న్యాయం పేరుతో రెడ్డి సామాజిక వర్గాన్ని పూర్తిగా విస్మరించి, ఆర్ధికంగా, రాజకీయంగా రెడ్లను అణిచివేసినందువల్లనే రాయలసీమ ప్రాంతంలో వైఎస్ఆర్‌సిపి ఓటమి పాలైందన్నారు. ప్రకాశం, నెల్లూరు, గుంటూరు తదితర జిల్లాల్లో అత్యధిక శాతం రెడ్లు పార్టీని వీడి వెళ్ళిపోతున్న నిర్లక్ష్యం వహిస్తూ లెక్కచేయకపోవడంతో పార్టీ దారుణంగా దెబ్బతిందన్నారు. మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వంటి ప్రముఖ రెడ్లను బలవంతంగా పార్టీ నుంచి నెట్టివేయడంతో దారుణంగా వైసిపి దెబ్బతిన్నదని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి అవలంభిస్తున్న రెడ్ల వ్యతిరేకదోరణితో అత్యధికంగా రెడ్లు మహాకూటమి వైపు మొగ్గు చూపారని, గత 50 ఎళ్ళలో ఎన్నడు లేనంతగా రెడ్డి సామాజిక వర్గం వైఎస్ఆర్‌సిపిలోనే ఆనేక విధాలుగా నష్టపోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో రెడ్లు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండటం వల్లనే అధికారంలోకి వచ్చిన విషయాన్ని గ్రహించకుండా రాష్ట్రంలో రెడ్డి సామాజిక వర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందన్నారు. 151 సీట్లతో అధికారం చేపట్టిన జగన్‌రెడ్డి ప్రజలకు, నాయకులకు అందుబాటులో లేకుండా సామాజిక న్యాయంపై ఆధారపడి పాలనను కొంత మంది ద్వితీయ శ్రేణి నాయకులకు అప్పగించడంతో దారుణంగా ఓటమి పాలైనారని ఆయన విమర్శించారు.

# ఆర్టీసిక్రాస్ రోడ్స్‌లో బిజెపి సంబురాలు



పాల్గొన్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ తదితరులు

**చిక్కడపల్లి, జూన్ 4 (ప్రభాతవార్త):** సికింద్రాబాద్ లోకసభ స్థానం నుంచి బిజెపి అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి ఘన విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ మంగళవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్, గాంధీనగర్ తదితర ప్రాంతాలలో గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్ తదితరులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచుతూ బాణాసంచా కాల్చారు. దేశంలో తిరిగి మోదీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాబోతోందని, ఇది శుభపరిణామం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలు తిరస్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు విఎస్టీ రాజు, విజయనాథ్ చిన్నా, ఆకుల సురేందర్, ఉమేశ్, ఓ.శ్రీకంత్, ఆనంద్‌రావు, దోనెటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్‌లో ఈటలకు 64 వేల 133 ఓట్లు

**కంటోన్మెంట్,జూన్ 4 (ప్రభాతవార్త):**

మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ బారీ మెజార్టీతో విజయం సాధించారు. అయితే కంటోన్మెంట్ అసెంబ్లీ పరిధిలో ఈటెల రాజేందర్‌కు 64 వేల 133 ఓట్లు రాగా సమీప కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి 45 వేల 661 ఓట్లు వచ్చాయి. అదే విధంగా బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి 17వేల 339 ఓట్లు వచ్చాయి.

**అసెంబ్లీ పోస్టల్ బ్యాలెట్ ఓట్లు . ..**

కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా 844 ఓట్లు వేయగా, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేష్‌కు 377, బిఆర్ఎస్ అభ్యర్థి నివేదితకు 241, బిజెపి అభ్యర్థి వంశాతిలక్‌కు 204 వచ్చినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధుకర్ నాయక్ తెలిపారు.

**17 రౌండ్లలో కాంగ్రెస్ ముందంజ**

కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్ధులు శ్రీగణేష్ కాంగ్రెస్, నివేదిత బిఆర్ఎస్, వంశా తిలక్ బిజెపి పార్టీల నుంచి పోటీపడగా 17 రౌండ్లలో జరిగిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ ముందంజలో నిలిచింది. అయితే 8వ రౌండ్ వరకు బిఆర్ఎస్ 2వ స్థానంలో నిలువగా, బిజెపి 9 వ రౌండ్ నుంచి 2వ స్థానంలో బిజెపి నిలిచింది.

## బిజెపి ఘన విజయం పట్ల సంబరాలు చేసుకున్న నేతలు



పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం పట్ల బండ్లగూడ కార్పోరేషన్‌లో సంబరాలు చేసుకుంటున్న బిజెపి నాయకులు, కార్యకర్తలు.

**నార్సింగి, జూన్ 4 (ప్రభాతవార్త) :**

భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ ఎన్నికలలో ఘన విజయం సాధించడం పట్ల ఆ పార్టీ బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. మహిమాన్విత ఆరె మైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు చేసి, పెద్ద ఎత్తున కొబ్బరి కాయలు కొట్టారు. అనంతరం రోడ్డుపై నరేంద్రమోడీ నాయకత్వం వర్ధిల్లాలి... భారత్‌మాతాకీ జై... అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ, మిఠాయిలు పంపిణీ చేసి, ఒకరి కొకరు ఆలిగనం చేసుకున్నారు. పెద్ద ఎత్తున బాణాసంచాను పేల్చి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు మహాలింగంగౌడ్, మల్లారెడ్డి, అధ్యక్షులు కొండె మహేష్ యాదవ్‌లు మాట్లాడుతూ దేశంలో వరుసగా మూడోసారి బిజెపి సర్కారు ఏర్పాటు చేయబోతుండడం, చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఘన విజయం సాధించడం తమకు గర్వంగా ఉందన్నారు. ఈ విజయాన్ని అందుకోవడంలో కష్టపడ్డ బిజెపి ప్రతీ కార్యకర్తకు ఓట్లేసిన ప్రతీ ఓటరుకు ప్రత్యేక ధన్యావాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సంబురాలలో కార్పోరేటర్లు భూపాల్‌గౌడ్, ప్రశాంత్ నాయక్, ప్రధాన కార్యదర్శి నరేష్ గోపి, నాయకులు శేఖర్ ముదిరాజ్, ప్రవీణ్, శివలీల తదితరులు పాల్గొన్నారు.

### జాంబాగ్ డివిజన్‌లో...



మూడవసారి కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టాలని కొబ్బరికాయులు కొడుతున్న కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

**గన్‌ఫౌండ్రి, జూన్4(ప్రభాతవార్త):** భారత దేశ ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడి అధికారం చేపట్టాలని కోరుతూ జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి కొబ్బరి కాయులు కొట్టారు. బిజెపి కూటమి అత్యధిక సీట్లను కైవసం చేసుకోవడంతో బిజెపి నాయకులతో కలిసి సంబురాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలోబిజెపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ఔటర్‌పైకి ఎక్కిన ఆటో సీజ్

**నార్సింగి, జూన్ 4 (ప్రభాతవార్త) :**

ఔటర్ రింగ్ రోడ్డుపైకి ఎక్కిన ఓ ఆటోను నార్సింగి పోలీసులు సీజ్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 3.వ,తేదీ సాయంత్రం ఆరు గంటల సమయంలో ఆటో(టిఎస్ 08 యుకే 4724) నార్సింగి టోల్ గేటు వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపైకి ఎక్కాడు. ఔటర్‌పై ద్విచక్రవాహనాలు, ఆటోలకు అనుమతి లేదన్న విషయం తెలిసినా సదరు ఆటో డ్రైవర్ అలాగే వెళ్లాడు. ఔటర్‌పై అడ్డదిడ్డంగా ఆటోను తోలి తెలంగాణ పోలీసు అకాడమి టోల్‌గేటు వద్ద కిందకు దిగేందుకు యత్నించగా టోల్‌గేట్ ఇంచార్జి ఆపివేశాడు. నార్సింగి పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు వెళ్లి డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకొని, ఆటోను సీజ్ చేశారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



ఔటర్ రింగ్ రోడ్డుపైకి వెళ్లిన ఆటోను సీజ్ చేసిన నార్సింగి పోలీసుల దృశ్యం

## సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపి ఆధిక్యం

**సికింద్రాబాద్, జూన్ 4 (ప్రభాతవార్త):**

పార్లమెంట్ ఎన్నికలలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి జి. కిషన్‌రెడ్డి ఎన్నికయ్యారు. రెండవ స్థానాన్ని కాంగ్రెస్ చేజిక్కించుకోగా బీఆర్ఎస్ మూడవ స్థానంలో ఉంది. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కిషన్‌రెడ్డికి దాదాపు 56వేల ఓట్లు రాగా 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కిషన్‌రెడ్డి 6వేలపై చిలుకు అధికంగా ఓట్లను సాధించారు. గతనెల జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో సికింద్రబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో కిషన్‌రెడ్డి మెజారీటిని సొంతం చేసుకున్నారు. మంగళవారం జరిగిన కౌంటింగ్‌లో మొదటి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు కిషన్‌రెడ్డి ఆధిక్యతను చాటుకున్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో దాదాపు 1లక్షా 36వేల ఓట్లు పోలవ్వగా కౌంటింగ్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల కంటే 17వేల 633 ఓట్లు అధికంగా వచ్చాయి. బీజేపీకి 62వేల 538 ఓట్లురాగా కాంగ్రెస్‌కు 44వేల 905ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్‌కు 28వేల 147 ఓట్లు వచ్చాయి. బీజేపీకి మొదటి రౌండ్‌లో 2991ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 2802ఓట్లు, బీఆర్ఎస్‌కు 2916 ఓట్లు వచ్చాయి. మొదటి, రెండవ రౌండ్‌లో బీఆర్ఎస్ రెండవస్థానంలో ఉండగా మూడవ రౌండ్ నుంచి కాంగ్రెస్ రెండవస్థానంలో నిలిచింది. కాగా పోస్టల్ బ్యాలెట్‌లో బీజేపీకి 4వేల 701, కాంగ్రెస్‌కు 2వేల 848, బీఆర్ఎస్‌కు 906 ఓట్లు వచ్చాయి.

### కాంగ్రెస్ విజయంతో కంటోన్మెంట్‌లో పెండింగ్ సమస్యలు పరిష్కారం : జంపన



బోయిన్‌పల్లిలో జంపనప్రతాప్‌ను ఊరేగిస్తున్న అభిమానులు

**కంటోన్మెంట్,జూన్ 4 (ప్రభాతవార్త):**

కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం సాధించడంతో మంగళవారం బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్ వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు జంపనప్రతాప్‌కు స్వీట్లు తినిపించి మిఠాయిలు పంచిపెట్టి బాణసంచాలు పేల్చారు. జై కాంగ్రెస్, జై రేవంత్ అన్నా, జై జంపన్న, జై శ్రీగణేష్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ కంటోన్మెంట్‌లో బిఆర్ఎస్ నేతలు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా కాగితాల్లోనే చూపట్టారన్నారు. ఉప ఎన్నికల్లో శ్రీగణేష్‌ను గెలిపించినందుకు సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పెండింగ్ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు షిరాజ్, షఖీబ్, అజీమ్, జ్ఞాన్ ప్రకాశ్, అశోక్, రాజు, అజిత్, రమేష్, మల్యాద్రి పాల్గొన్నారు.

### చంద్రబాబు విజయం పట్ల తెలంగాణ గౌడ కల్లుగీత సమన్వయ కమిటీ అభినందనలు

**చిక్కడపల్లి, జూన్ 4 (ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడం పట్ల తెలంగాణ గౌడ కల్లుగీత సమన్వయకమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్ హర్షం వ్యక్తంచేశారు. బడుగు, బలహీనవర్గాల పక్షపాతి, గౌడజాతి అభ్యున్నతికి కృషిచేస్తారని ఆశిస్తున్నామన్నారు. ప్రధానంగా సామాజిక నాయయ సాధనలో ముందుటారని, రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో కల్లుగీత వృత్తి రక్షణ, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి కృషి చేయాలని, కూటమికి పవన్‌కళ్యాణ్‌కు వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో బిఆర్ఎస్ వెనుకంజ

**తార్నాక, జూన్ 4 (ప్రభాతవార్త) :** లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో సికింద్రాబాద్‌లో నియోజక వర్గంలో బీఆర్ఎస్ ప్రభావం కోల్పోయినట్లు కనిపించింది. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీలోని ప్రొ.జి.రాంరెడ్డి దూర విద్యా కేంద్రంలో సికింద్రాబాద్ నియోజక వర్గం లోక్ సభ ఎన్నికల ఫలితాలను వెల్లడించారు.అయితే ఎన్నిక కౌంటింగ్‌లో భాగంగా సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్ ఏ రౌండ్‌లోనే ఆధిపత్యం కనబర్చలేకపోయారు. చివరి వరకు ఆయన సొంత నియోజక వర్గమైన సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో కూడా వెనుకబడి పోయారు. దీంతో ఈ సెగ్మెంట్‌లో బీఆర్ఎస్ పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారింది. అదేవిదంగా ఓ.యూ కాలేజ్ ఆఫ్ కామర్స్ కాలేజ్‌లో సనత్‌నగర్ నియోజక వర్గానికి సంభందించి ఎన్నికల లెక్కింపు సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ప్రకటించిన ఈ ఎన్నికల ఫలితాల్లో తలసాని నియోజక వర్గమైన సనత్‌నగర్‌లో కూడా బీఆర్ఎస్ ఎలాంటి ప్రభావం చూపలేదని చెప్పొచ్చు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నగర మంత్రిగా ఓ వెలుగు వెలిగిన తలసాని శ్రీనివాస్ యాదవ్ సొంత నియోజక వర్గం సనత్‌నగర్‌లో కూడా బీఆర్ఎస్ ఏ మాత్రం ప్రభావం చూపలేదు.ఎంపీ ఎన్నికల కౌంటింగ్‌లో కొన్ని రౌండ్‌లో కాంగ్రెస్...మరికొన్ని రౌండ్‌లల్లో బీజేపీ ఆదిపత్యాన్ని ప్రదర్శించారు. కాని బీఆర్ఎస్ వారితో పోటిపడలేకపోయింది.

## ఎపిలో టిడిపి,జనసేన విజయం పట్ల కాంగ్రెస్ నేతల హర్షం..

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 4, (ప్రభాతవార్త)**

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన బీజేపీ కూటమి విజయదుందుబి మోగించడంపై కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ సాధించిన ఇంతటి ఘన విజయానికి విశేషంగా కృషి చేసిన అభిమానులకు కార్యకర్తలకు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. నవ్యాంధ్ర నిర్మాత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి సాధించాలని శరవేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు బండి రమేష్ పేర్కొన్నారు.


IN THE COURT OF THE HON'BLE XITH JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT, AT SECUNDERABAD

O.S.No.322 OF 2024

BETWEEN:
**MIRZA GHOUSE BAIG,** represented by his, GPA Holder, **MIRZA GHIAS BAIG and others** ... Plaintiffs

And

1. THE TAHSILDAR Tirumalagiri Mandal, Hyderabad District, Secunderabad. ... Defendant No.1
2. ALL CONCERNED ... Defendant No.2

To,
ALL CONCERNED ... DEFENDANT NO.2

Please take notice that the Plaintiffs herein has filed the above suit to declare them (Plaintiffs) as the Legal Heirs of Late Mirza Mohammed Ali Baig @ M.M. Ali Bheg died on 28-12-1969 and Late Smt Najm unisa @ Smt Najamunnisa Begum died on 13-10-1989.

The above said suit is posted to 14-06-2024 at 10:30 A.M, for your (Defendant No.2) appearance, either in person or through, your learned counsel, failing which the above matter will be decided in your absence as per law.

(BY ORDER OF THE COURT)

M. PURUSHOTHAM
M. ANGAD
P. ROHIT
Advocates
# GHMC No.8-3-944/1/B/3, situated at Nagarjuna Nagar Colony, Yellareddyguda, Ameerpet, Hyderabad.
Ph: 9885208707, 7981965128

HON'BLE DEBTS RECOVERY TRIBUNAL - 1
3rd FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD
O.A.NO. 76 OF 2024

Between
**M/s ANDHRA PRADESH STATE FINANCIAL CORPORATION** Rep by its Senior Branch Manager, ... APPLICANT

AND

**M/s. RAVI RISHI EDUCATIONAL SOCIETY,** A society Rep by its Chairman & Others ...DEFENDANTS

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED

To,
(D1) **M/s Ravi Rishi Educational Society,** Rep by its managing director, Having its office at Sy No, 103/15, 103/16, 103/105, 103/15, 103/19 & 103/20, Bandlaguda (V), Chandrayan gutta (M) Hyderabad.
(D2) **N Ramesh Babu,** S/o Late Seethaiah, R/o 8-2-293/a/176, Road No.13, Jubilee Hills, Hyderabad 500 033
(D3) **Smt. N Manjusha,** W/o N Ramesh Babu, R/o 8-2-293/a/176, Road No.13, Jubilee Hills, Hyderabad 500 033
(D4) **Smt. N Sulochana,** W/o Raja Babu, R/o 8-2-293/a/176, Road No13, Jubilee Hills, Hyderabad 500 033
(D5) **Smt. N Yashoda @ Yashodamma,** W/o Late Seetaiah, R/o 8-2-293/a/176, Road No. 13. Jubilee Hills, Hyderabad 500 033.
(D6) **Ms Mounica** D/o late Raja Babu, R/o. 8-2-293/a/176, Road No13, Jubilee Hills, Hyderabad 500 033.
(D7) **Sri N Anudeep,** S/o Raja Babu, R/o. 8-2-293/a/176, Road No13, Jubilee Hills, Hyderabad 500 033.

Take notice that the Applicant has instituted the above application under Section 19 of the Recovery of Debts & Bankruptcy Act, 1993 against the above named Defendants for recovery of a sum of **Rs.8,43,79,024/-** (Rupees Eight Crores Forty Three Lakhs Seventy Nine Thousand and Twenty Four only) together with current and future interest, costs and for other reliefs.
The above mentioned Defendants are therefore hereby directed to appear before this Tribunal in person or through an Advocate or duly authorized agent, in support of his defense to show cause on **10.07.2024 at 10.30 AM,** as to why reliefs prayed for should not be granted.
Take Notice that in case of default the application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the **30 day of June, 2024.**

REGISTRAR
Debts Recovery Tribunal - 1
3rd Floor, Triveni Complex, Abids, Hyderabad

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SRIPAL KUMAR PATWARI S/o BHAWARILAL PATWARI, R/o Siddhachal jain Society, F.No.202, Satranjay Residency, 4-4-899, 900, Sultan Bazar Lane, Nampally, Hyd, T.S-95, have changed my name as SREEPAL KUMAR PATWARI.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## చేవెళ్ళలో బిజెపి అఖండ విజయం పార్టీకి గర్వకారణం : అందెల



బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో సంబరాలు చేయిస్తున్న అందెల తదితరులు

**సరూర్‌నగర్, జూన్ 4 ప్రభాతవార్త:** తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున ఇంఛార్జిగా ఉన్న చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అఖండ విజయం సాధించడం బిజెపికి గర్వంగా ఉందని మహేశ్వరం అసెంబ్లీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. కొండా గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అందెల ఆధ్వర్యంలో మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బిజెపి నాయకులు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై ప్రజలకు నమ్మకం లేదనడానికి ఎంపి ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మలేదని ఆయన తెలిపారు. చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి విజయం సాధించడం పార్టీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యం నింపిందని అందెల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కదారి జంగయ్య యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ యెల్మేటి దేవేందర్‌రెడ్డి, అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్‌రెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, నాయకులు మంత్రి మహేష్ ముదిరాజ్, రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గుండె నాగార్జున, కళ్లెం లక్ష్మారెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఈటెల విజయంతో బిజెపి సంబురాలు



ఈటెల విజయంతో మిఠాయిలు పంచుకుంటున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, జూన్ 4 ప్రభాతవార్త:** మల్కాజిగిరి బిజెపి పార్టీ ఎంపీగా ఈటెల రాజేందర్ భారీ మెజారిటీతో ఘన విజయం సాధించిన శుభ సందర్భంగా బి.యన్.రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్.కె.డి.నగర్ చౌరస్తాలో విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ మెజారిటీతో ఈటలను గెలిపించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని ఆయన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి, కృషి చేసిన ప్రతి నాయకులు, కార్యకర్తలకు, ప్రజలకు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవకిషోర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రావు, కాశి ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ రాజిరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, చిత్తరంజన్, శ్రీశైలం, మల్లారెడ్డి, రవికుమార్, నారాయణరావు, రఘురాంనేత, నరసింహారెడ్డి, శ్రీధర్‌రావు, ప్రేమ్‌నాథ్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపు కోసం గణపతి ఆలయంలో హోమం : కంచర్ల భరత్‌రెడ్డి



గణపతి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న కంచర్ల భరత్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, జూన్ 4 ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్రమోడీ మూడోసారి అధికారంలోకి రావాలని కోరుతూ బిజెపి సీనియర్ నేత కంచర్ల భరత్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉప్పల్‌లోని విజయ గణపతి ఆలయంలో శ్రీ గణపతి మహా యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భరత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానిగా మోడీని చూడాలని కోరుతూ ఆలయంలో పూజలు నిర్వహించినట్లు తెలిపారు. దేశంలో తిరిగి మోడీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మల్కాజిగిరి ఎంపిగా ఈటల రాజేందర్‌ను గెలిపిస్తున్నారని, ఆయన విజయం పార్టీకి ఎంతో మేలు చేస్తుందన్నారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఈటెల రాజేందర్ గెలుపు



సంబురాలు జరుపుకుంటున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, బీజెపి నాయకులు

**నేరేడ్‌మెట్, జూన్ 4 ప్రభాతవార్త:** మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల్లో బీజెపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో మంగళవారం మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలో బీజెపి నాయకులు, కార్యకర్తలు బాణాసంచులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. వినాయక్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి నాయకులు, కార్యకర్తలతో కలసి బాణా సంచా పేల్చి సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్కాజిగిరి ప్రజలు బీజెపి ప్రభుత్వానికి తప్పకుండా మద్దతు ఇస్తారనే నమ్మకం తనకు ఉందన్నారు. దాని ప్రభావమే ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ విజయమని తెలిపారు. మల్కాజిగిరి ప్రజలు ఇప్పుడు ఎటువంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలకోసం పాటుపడే నాయకున్ని ఎన్నుకున్నారని ఆమె ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బీజెపి డివిజన్ అధ్యక్షులు ఓంప్రకాష్, ఓబిసి జిల్లా అధ్యక్షులు మంగేష్, నవీన్, సాయి సురేష్, గోపాల్, జగదీష్‌చారి, నరేందర్, శ్రీనివాస్, వెంకటేష్, శ్యామల, దశరథ్, వంశరాజ్, శివ, వడ్డె పాండు, ఆకుల రాజు, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లతారెడ్డికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పరామర్శ



చికిత్స పొందుతున్న లతను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, జూన్ 4 ప్రభాతవార్త :** అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు లతారెడ్డిని మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. పార్టీ సీనియర్ నేత పాయసం గోపాల్ ఇచ్చిన సమాచారం మేరకు ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న లతారెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆమెకు తన వంతు సహాయం చేస్తామని తెలిపారు. అర్థికంగా, పిల్లల చదువు విషయంలో ఎలాంటి అవసరం ఉన్నా అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాయసం గోపాల్, అలెగ్జాండర్, రాములు, ఎక్కటి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కేపురంలో బీజేపీ నేతల సంబరాలు



మిఠాయి పంపిణీ చేస్తున్న రాజ్యలక్ష్మి

**ఎల్.బి.నగర్, జూన్ 4 ప్రభాతవార్త:** తెలంగాణలో 8 పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ విజయం సాధించి, కేంద్రంలో తిరుగులేని విజయంతో మూడో దఫా మోడీ ప్రధాని కాబోతున్నరని ఆర్కేపురంలో బీజేపీ మహిళలు సంబురాలు నిర్వహించారు. బీజేపీ సీనియర్ మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలు, యువతులు డాన్సులు చేస్తూ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు.

## రావినారాయణరెడ్డికి సిపిఐ ఘన నివాళ్లు



కుంట్లూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

**హయత్‌నగర్, జూన్ 4 ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన రథసారధి రావినారాయణరెడ్డిని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, కౌన్సిలర్ పబ్బతి లక్షణ్ అన్నారు. రావినారాయణరెడ్డి 117వ జయంతిని పురస్కరించుకుని అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుంట్లూర్ గ్రామం రావినారాయణరెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో కమ్యూనిస్టు భావజాలాన్ని పటిష్ట పర్చడంతో పాటు 700 ఎకరాల స్వంత భూమిని పేదలకు పంచిన తొలి భూపోరాట నాయకుడని కొనియాడారు. భారత పార్లమెంట్ భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న మొదటి పార్లమెంట్ సభ్యుడని గుర్తుచేశారు. కుంట్లూర్ గ్రామపరిధిలోని 3కాలనీలను రావినారాయణరెడ్డి పేరుతో భూపోరాటం ద్వారా ఏర్పాటు చేసి నిరుపేదలకు ఇళ్ల స్థలాలను ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హరిసింగ్‌నాయక్, నారాయణ, నర్సింహ పాల్గొన్నారు.

## చిలుకానగర్‌లో టిడిపి నేతల సంబరాలు



చిలుకానగర్‌లో బాణాసంచా కాల్చి సంబరాలు చేస్తున్న టిడిపి నేతలు

**ఉప్పల్, జూన్ 4 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరియు కూటమి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో ఘన విజయం సాధించిన సందర్భంగా మంగళవారం ఉప్పల్ నియోజకవర్గ చిలుకానగర్ డివిజన్ లోని స్వామీ వివేకానంద చౌరస్తాలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శరత్ గూడపాటి, చిలుకానగర్ డివిజన్ అధ్యక్షుడు పబ్బతి శేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశోక్, తెలుగు యువత ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు బజారు హేమంత్ గౌడ్, మౌలాలి, శివ, ఇంతియాజ్, మధు, ప్రదీప్, బంకా రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఏపీ తిరిగి పూర్వం సాధిస్తుందని వారు పేర్కొన్నారు. టిడిపి విజయం సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈటెల విజయంతో బిజెపి సంబరాలు



ఈటెలకు అభినందనలు తెలుపుతున్న ఉప్పల్ బిజెపి నేతలు, నాయకులు

**ఉప్పల్, జూన్ 4 ప్రభాతవార్త :** మల్కాజిగిరి ఎంపిగా ఈటల రాజేందర్ విజయం సాధించడం పట్ల పలువురు బిజెపి నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో ఈటల రాజేందర్‌ను మాజీఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, బిజెపి సీనియర్ నేతలు ఎల్లాచారి, కుమార స్వామి, నారాయణదాసు తదితరులు కలిసి అభినందించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మల్కాజిగిరిలో బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బిజెపి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు చూసి ప్రజలు ఓటు వేశారని తెలిపారు. ఈటల రాజేందర్ గెలుపు కోసం పార్టీ నేతలు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

## ఎల్‌బినగర్‌లో వినూత్న తీర్పు

### వికసించిన కమలం - కుదరని హస్తవాసి



బాణాసంచ కాలుస్తున్న బిజెపి నాయకులు

**హైదరాబాద్, జూన్ 4 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ నియోజకవర్గం ఓటర్లు ప్రతి ఎన్నికలలో వినూత్నమైన తీర్పుని ఇస్తున్నారు. ప్రతి ఎన్నికలలో ఎల్బీనగర్ ఓటర్లు ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి విజయం కట్టబెట్టిన ఎల్బీనగర్ ఓటర్లు మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికలలో ఎల్బీనగర్ నియోజకవర్గం ఓటర్లు బిజెపికి భారీ మెజార్టీని అందించారు. ఆరు నెలల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికలలో టిఆర్ఎస్ విజయం సాధించగా ద్వితీయ స్థానంలో బిజెపి, తృతీయ స్థానంలో కాంగ్రెస్ నిలిచింది. పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి ఎల్బీనగర్ ఓటర్లు వినూత్న రీతిలో బిజెపికి లక్ష పైచిలుకు మెజారిటీని అందజేసి మొదటి స్థానంలో నిలపగా, కాంగ్రెస్ పార్టీని రెండో స్థానానికి పరిమితం చేశారు. ఇక టిఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఎల్బీనగర్ నియోజకవర్గంలో మరీ దయానియంగా తయారయింది. గత ఎన్నికలలో టిఆర్ఎస్ వైపు మొగ్గు చూపిన ఓటర్లు ఈసారి బీఆర్ఎస్ ను మూడవ స్థానానికి నెట్టారు. గత పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెజారిటీని ఇచ్చిన ఎల్బీనగర్ ఓటర్లు ఈసారి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కు భారీ మెజారిటీ ఇచ్చి పట్టం కట్టారు. గత జిహెచ్ఎంసి ఎన్నికలలో 11 డివిజన్లో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న బిజెపి ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి చెందగా పార్లమెంటు ఎన్నికలలో భారీ మెజారిటీతో విజయాన్ని సొంతం చేసుకుంది.

**బిజెపి నేతల సంబరాలు ...** ఎల్బీనగర్ నియోజకవర్గం లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కు భారీ మెజారిటీ రావడంతో నియోజకవర్గం లో బిజెపి నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్ల ఆధ్వర్యంలో ఆయా డివిజన్లో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు.

**కనుమరుగైన కారు...** పార్లమెంట్ ఎన్నికలలో ఘోర పరాజయం పాలైన బిఆర్ఎస్ కనిపించకుండా పోయింది. గత అసెంబ్లీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన పార్లమెంటు ఎన్నికలలో మల్కాజ్గిరి తో పాటు రాష్ట్రంలోని 17 లోక్ సభ స్థానాలలో టిఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవకుండా కనుమరుగయ్యింది. దీంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చల్లబడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో రెండుసార్లు అధికార పగ్గాలు చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటులో స్థానం కోల్పోవడం చర్చనీ అంశంగా మారింది.

**బిజెపి నాయకుల స ంబురాలు....** బిజెపి ఘన విజయం సాధించడంతో కొత్తపేట డివిజన్లో బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి ఎలిమినేటి జంగారెడ్డి ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వజీర్ కుమార్ గౌడ్, సుందర్ నారాయణ, మంచి రాజేష్, తిరుమల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ మెజారిటీతో ఈటల గెలుపు

### బిజెపికి 1,03,678 మెజారిటీ

### నాలుగు అంకెలు దాటని 19 మంది అభ్యర్థులు

**హైదరాబాద్, జూన్ 4 ప్రభాతవార్త:** హోరా హోరీగా జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి భారీ మెజారిటీతో విజయకేతనం ఎగురవేశారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ బరిలో 22 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. అందులో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ బరిలోకి దిగినప్పటికీ ఎల్బీనగర్ నియోజకవర్గ ఓటర్లు బిజెపి వైపు మొగ్గు చూపారు. బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కు 1,71,683 ఓట్ల భారీ మెజారిటీని ఎల్బీనగర్ ఓటర్లు ఇచ్చారు. రెండవ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి 68,005 ఓట్లు రాగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి కేవలం 33,839 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కు ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ఓటర్లు 1, 03,678భారీ మెజార్టీని ఇచ్చారు. 2,197 నోటా పడ్డాయి. ఇక ఇండిపెండెంట్గా నిలబడిన ఒక్కరికి కూడా డిపాజిట్లు దక్కలేదు. బిజెపి, కాంగ్రెస్ పార్టీ మధ్య హోరాహోరీగా జరుగుతుందన్న చర్చ బాగా జరిగినప్పటికీ బిజెపి ధాటికి కాంగ్రెస్, బిఆర్ఎస్ కొట్టుకుపోయాయి. బిజెపి కాంగ్రెస్ మధ్య హోరాహోరీగా పోటీ జరుగుతుందని చర్చలు జరిగినప్పటికీ లక్ష పైచిలుకు ఓట్లతో బిజెపి అభ్యర్థి గణ విజయం సాధించాడు. ఇండిపెండెంట్‌గా నిలిచిన 19 మంది అభ్యర్థులకు డిపాజిట్ కూడా దక్కలేదు.

## చామల గెలుపుతో కాంగ్రెస్ నాయకుల సంబురాలు : కొత్త కుర్మా శివకుమార్



సంబురాలు జరుపుకుంటున్న కొత్తకుర్మ మంగమ్మ, శివకుమార్ తదితరులు

**తుర్కయంజాల్, జూన్ 4 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మా మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించడంతో అంబేద్కర్ టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మా శివకుమార్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి పార్లమెంట్ ఎన్నికల్లో పని చేసి కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించుకున్నామని కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, కౌన్సిలర్ బొక్క రవీందర్‌రెడ్డి, నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, పోలిశెట్టి ప్రేమ్‌కుమార్, బాయ్‌ముత్క శ్రీనివాస్, శేఖర్‌యాదవ్, హనుమంత్‌గౌడ్, రాజునాయక్, రాము, అర్జున్, ఉపేందర్, రవి, వెంకటేష్‌యాదవ్, హనుమంత్‌నాయక్, ఆనంద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ

**ఉప్పల్, జూన్ 4 ప్రభాతవార్త:** ఉప్పల్ కూరగాయల మార్కెట్‌లో మిగిలిన కూరగాయల వ్యర్థాలతో ఎరువులు తయారీ చేసి అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు డిసి అంజనేయులు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ శాంతినగర్‌లో వప్ర కంపోస్టింగ్ సోల్యూషన్స్ ప్రైవేటు కంపోస్టు యార్డును డిఇ చందన, శానిటరీ సూపర్‌వైజర్ కె.సుదర్శన్‌లతో కలిసి సందర్శించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పండ్లు, తొక్కలు, ఆకుకూరలు తదితర గ్రీన్ వేస్ట్‌తో సేంద్రీయ ఎరువులు తయారు చేసి అందుబాటులోకి తీసుకుని వస్తున్నారని తెలిపారు. అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటిలలో వీటిని విక్రయించవచ్చని తెలిపారు. ఉప్పల్‌లోని కూరగాయల మార్కెట్‌తోపాటు, వీక్లీ మార్కెట్‌లతో వీటిని సేకరించి కంపోస్టు కేంద్రానికి తరలిస్తామని తెలిపారు. ట్రాన్స్‌పోర్టుకు అయ్యే ఖర్చులు కూడా నివారించే వీలు ఉందన్నారు. కంపోస్టు కేంద్రం నిర్వహకురాలు పావని లోల్ల మున్సిపాలిటీల సంయుక్త సహకారంతో సేంద్రీయ ఎరువులు తయారు చేస్తున్నామని తెలిపారు. ఈ ఎరువును ఇళ్లలలో పెంచుకునే మొక్కలు, పూల కుండీలు, పార్కులలో వేసి ఫలితాలు పొందవచ్చని తెలిపారు.

## కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పూజలు



హనుమాన్ దేవాలయం వద్ద కిరణ్‌కుమార్‌రెడ్డితో బసిగూడెం జంగారెడ్డి

**సైదాబాద్, జూన్ 4 ప్రభాతవార్త:** భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఘన విజయం సాధించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటింగ్ కేంద్రానికి వెళ్లడానికి ముందు కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం మాజీ ధర్మకర్త బసిగూడెం జంగారెడ్డి, బసిగూడెం సోమనాథ్ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## లింగోజిగూడ డివిజన్‌లో బిజెపికే ఆధిక్యం

**సైదాబాద్, జూన్ 4 ప్రభాతవార్త:** మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానం పరిధిలోని ఎల్‌బినగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ ఓట్ల లెక్కింపులో డివిజన్ పరిధిలోని అన్ని పోలింగ్‌బూత్‌లలో మొదటి నుంచి చివరి వరకు బిజెపి తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. డివిజన్‌లోని 51 పోలింగ్ బూత్‌లలో కాంగ్రెస్‌కు 6960, బిజెపికి 15339, బిఆర్ఎస్‌కు 2727 ఓట్లు పోలయ్యాయి.

## కొండా గెలుపు పట్ల మీర్‌పేట్ కార్పొరేషన్‌లో బిజెపి సంబరాలు



మీర్‌పేట్ చౌరస్తాలో మిఠాయిలు తినిపించుకుంటున్న బిజెపి నాయకులు

**సరూర్‌నగర్, జూన్ 4 ప్రభాతవార్త:** చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బిజెపి నాయకులు విజయోత్సవ సంబరాలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు పెండ్యాల నర్సింహ ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ చేశారు. కొండా గెలుపు పట్ల సంతోషంతో బిజెపి నాయకులు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి మహిళామోర్చా అధ్యక్షురాలు, కార్పొరేటర్ రాత్లావత్ నీలా రవినాయక్, పార్టీ ప్రధాన కార్యదర్శి గాజుల మధు, సీనియర్ నాయకులు విక్కీ సాగర్ తదితరులతో పాటు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు వేముల నర్సింహ, ఇంద్రావత్ రవినాయక్, ధరంకార్ జ్యోతి కిశోర్, మమతా ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన



రక్తదాన శిబిరంలో పాల్గొన్న విజయరంగ

**హైదరాబాద్, జూన్ 4 ప్రభాతవార్త:** రక్తదానం చేయడం వల్ల మరొకరికి ప్రాణ దానం చేసిన వారం అవుతామని గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుట్టం పురుషోత్తమరావు, రెడ్డి సంఘం రాష్ట్ర ప్రెసిడెంట్ బద్ధారి వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. దిల్‌సుఖ్‌నగర్ మున్నూరు కాపు వెల్ఫేర్ సంఘం, లయన్స్ క్లబ్ కొత్తపేట, తెలంగాణ తలసీమియా సిక్సెల్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 40 మంది యువకులు పాల్గొని తలసీమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుట్టం పురుషోత్తమరావు, బద్దారి వెంకటేశ్వర్ రెడ్డి, బండ సురేందర్‌రెడ్డి, పులిపాటి త్రివేది, వరుణ్ బొగారపు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్, వర్కింగ్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ బి.విజయరంగా, ఎక్క రమేష్, చక్రం నాగరాజు, క్రాంతికుమార్, తిరుమలరెడ్డి, నరేందర్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ శివసాయినగర్‌లో ఆకట్టుకున్న సంగీత విభావతి



గీతాలు ఆలపిస్తున్న గాయనీ గాయకులు

**సరూర్‌నగర్, జూన్ 4 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వారోత్సవాలను పురస్కరించుకొని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శివసాయినగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో సంగీత విభావరి నిర్వహించారు. నూతనంగా ప్రారంభమైన ఫ్రెండ్స్ మ్యూజిక్ అకాడెమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం సందర్భంగా పలువురు ఔత్సాహిక గాయనీ గాయకులు జాతీయ గీతాలు, మధుర పాటలు పాడి అలరించారు. అనంతరం గాయనీ గాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పప్పు శ్యామ్‌కుమార్, కార్యదర్శి వెంకట కృష్ణారావు, సభ్యుడు శ్రీ హర్ష తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ హవా: ఉప్పల

**హైదరాబాద్, జూన్ 4 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ హవా కొనసాగుతుందని, భారీ మెజారిటీ తో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులకు టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకంతో 8 స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.